TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 36 సోమవారం, అక్టోబర్ 05, 2026 , పేజీలు - 12 వెల : 2/-

**మంచిమాట**

మంచిమాట దానం లాంటిది, ప్రతిఫలంగా పుణ్యాన్ని అందిస్తుంది. చెడ్డమాట అప్పులాంటిది, ప్రతిగా వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

## ఆసియా క్రీడలకు ఘన ముగింపు

- 85 పతకాలతో నాలుగో స్థానంలో భారత్




### ఉక్రెయిన్‌లో భారత ఫార్మా సంస్థపై

## రష్యా డ్రోన్ దాడి

- ఒకరి మృతి.. భారీగా దెబ్బతిన్న కుసుమ్ గ్రూప్ ఔషధ తయారీ కేంద్రం






### సూపర్ ఇంటెలిజెన్స్

## ఫోర్స్ ఏర్పాటు

**అమెరికా ఆధిపత్యమే లక్ష్యం.. ట్రంప్ కీలక నిర్ణయం**

**వాషింగ్టన్, అక్టోబర్ 04:** కృత్రిమ మేధస్సు రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్' పేరుతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

మిగతా2లో...

## ప్రకృతి సాగులో

# ఏపీ దేశానికే ఆదర్శం

**చంద్రబాబు ప్రోత్సాహం అభినందనీయం: కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్**




**తెనాలి, అక్టోబర్ 04:** ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకృతి సాగును ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రైతు జానకీరామ్‌కు చెందిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని కేంద్ర మంత్రి సందర్శించారు. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ప్రకృతి సాగు విధానం, పెట్టుబడి ఖర్చుల వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని

మిగతా2లో...



### బడ్జెట్ అంచనాలకు దూరంగా

## తెలంగాణ రాబడులు

- మూడేళ్లుగా అంచనాల కంటే తక్కువగా వాస్తవ వసూళ్లు

**హైదరాబాద్, అక్టోబర్ 04:** తెలంగాణ ప్రభుత్వ ఆదాయ వసూళ్లు బడ్జెట్‌లో వేసుకున్న అంచనాలకు గణనీయంగా దూరంగా ఉంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 202223 నుంచి 202425 వరకు వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల్లోనూ అంచనాల కంటే వాస్తవ రాబడులు

మిగతా2లో...

## ప్రజా సమస్యలపై బీజేపీ ప్రజాప్రతినిధులు విఫలం

- బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అసమర్థులు
- బీజేపీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవు
- రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలిన బీజేపీ ప్రజాప్రతినిధులు
- బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్
- ప్రజల కోసం పనిచేయలేని బీజేపీ నేతలు
- బీజేపీ ప్రజాప్రతినిధుల తీరుపై మహేశ్‌కుమార్ గౌడ్ ధ్వజం



**హైదరాబాద్,అక్టోబర్ 04:** బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యా రని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి నిధులు, అభివృద్ధి ప్రాజెక్టులు సాధించాల్సిన బాధ్యత బీజేపీ ప్రజాప్రతినిధులపై ఉందని, అయితే వారు ఆ బాధ్యతను విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధి పనులపై

మిగతా2లో...

### తెలంగాణలో శ్వేత విప్లవానికి

## అమూల్ ఊతం

- రూ.400 కోట్లతో సాబర్ డెయిరీ ప్లాంట్.. 18 నెలల్లో పూర్తి చేస్తాం: కిషన్‌రెడ్డి




**మెదక్, అక్టోబర్ 04:** పాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే ముందంజలో ఉందని, తెలంగాణ కూడా శ్వేత విప్లవంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లిలో అమూల్ సంస్థకు చెందిన సాబర్ డెయిరీ అత్యాధునిక పాల పరిశ్రమకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులతో ముఖాముఖి నిర్వహించి పాడి రంగ అభివృద్ధి, సహకార వ్యవస్థ బలోపేతంపై మాట్లాడారు. **రూ.400 కోట్లతో భారీ పరిశ్రమ**

మిగతా2లో...

### ఏపీలో గృహ నిర్మాణ రంగంలో

# నూతన శకం

- 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం.. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్‌తో కొత్త విధానం: పవన్ కల్యాణ్



**గుంటూరు, అక్టోబర్ 04:** ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ రంగంలో నూతన, వినూత్న శకం ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజనగ్రామీణ్ 2.0 కింద రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం కీలక ముందడుగని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఈ గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు నాణ్యతను పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నా మని పవన్ కల్యాణ్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా గ్రామీణ గృహ నిర్మాణంలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెం గ్రామాల్లో ఈ సాంకేతికతతో 177 ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. **పది రోజుల్లో ఇల్లు నిర్మాణం** 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ విధానంతో ఒక్కో ఇంటి నిర్మాణాన్ని సుమారు పది రోజుల్లోనే పూర్తి చేసే అవకాశం ఉంటుందని

మిగతా2లో...



### ఎస్ఎల్‌బీసీ పనుల్లో వేగం..

## 2028 జూన్ నాటికి నీటి లక్ష్యం

- షియర్ జోన్‌ను దాటి ముందుకు సాగుతున్న టన్నెల్ పనులు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 04:** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో అత్యంత క్లిష్టమైన ప్రాంతాలను అధిగమిస్తూ పనులు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. 2028 జూన్ నాటికి ఎస్-ఎల్‌బీసీ ద్వారా నీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. టన్నెల్ నిర్మాణంలో ప్రమాదకరమైన షియర్ జోన్‌ను విజయవంతంగా దాటి తవ్వకాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 700 మీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భౌగోళిక పరిస్థితులు, గతంలో

మిగతా2లో...

## కులగణన కోసం ప్రజా ఉద్యమం

- బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులుద కల్పించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, అక్టోబర్ 04:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కులగణన కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత

మిగతా2లో...

# తెలంగాణలో శ్వేత విప్లవానికి అమూల్ ఊతం

(మొదటి పేజీ తరువాయి)

తూప్రాన్‌లో సుమారు రూ.400 కోట్ల పెట్టుబడితో సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్న ఈ పరిశ్రమను 18 నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. స్థానికంగా పాడి రైతుల నుంచి పాలను సేకరించి వాటికి విలువ జోడించడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం లభించేలా ఈ పరిశ్రమ దోహదపడుతుందని వివరించారు.ప్లాంట్ ద్వారా పాలు, పెరుగు, మజ్జిగ, లస్సీ, పనీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి తదితర పాల ఉత్పత్తులను తయారు చేయనున్నారు. పాలకు స్థానికంగానే విలువ జోడించి మార్కెటింగ్ చేయడం వల్ల పాడి రైతులకు మరింత మెరుగైన మార్కెట్ అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు.**రైతులు సహకార సంఘాలుగా ఏర్పడాలి** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార వ్యవస్థ ఎంతో కీలకమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో రాజకీయ జోక్యంతో బలహీనపడిన సహకార సంఘాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులంతా కలిసికట్టుగా పాల సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందాలని సూచించారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులే సంఘాల ద్వారా పాలు సేకరించి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు.

**తెలంగాణలో 1,525 కొత్త పాల సహకార సంఘాలు** దేశవ్యాప్తంగా శ్వేత విప్లవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. 2029 నాటికి దేశంలో 75 వేల కొత్త పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా తెలంగాణలో 1,525 కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. వీటి ద్వారా పాడి రైతులకు మార్కెట్ అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని అన్నారు.**మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు** సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటుతో స్థానిక యువతతో పాటు మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కిషన్‌రెడ్డి తెలిపారు. పాడి పరిశ్రమ ద్వారా రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయ మార్గం ఏర్పడుతుందని చెప్పారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని పశువులను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని సూచించారు. దీనివల్ల మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.

**పరిశ్రమలకు పూర్తి సహకారం** తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పాడి రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డెయిరీ పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అమూల్ సంస్థకు తెలంగాణలో మంచి అవకాశాలు ఉన్నాయని, పాడి రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటుతో మెదక్ జిల్లాలో పాడి రంగానికి కొత్త ఊపు వస్తుందని, రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ప్రజాప్రతినిధులు, అధికా రులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో శ్వేత విప్లవాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ పరిశ్రమ కీలక మైలురాయిగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఏపీలో గృహ నిర్మాణ రంగంలో నూతన శకం

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా నిర్మాణ సమయం తగ్గడంతో పాటు నిర్మాణ వ్యర్థాలు కూడా తగ్గుతాయని చెప్పారు. నాణ్యత, నిర్మాణ సామర్థ్యం మరింత మెరుగుపడుతాయని వివరించారు. ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతమైతే ఆధునిక సాంకేతికతను మరింత విస్తృతంగా వినియోగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.**పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం**ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన శాశ్వత నివాసం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నామని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదల కోసం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామీణ గృహ నిర్మాణంలో మరిన్ని వినూత్న విధానాలను అమలు చేయగలుగుతున్నామని పేర్కొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**నిర్మాణంలో సాంకేతికతకు ప్రాధాన్యం**కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. సాంకేతికతతో విస్తృతిని, నాణ్యతతో వేగాన్ని, వినూత్న విధానాలతో సంక్షేమాన్ని మేళవిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ద్వారా నిర్మించే ఇళ్లకు తక్కువ సమయంలో నిర్మాణం పూర్తవడంతో పాటు శ్రమ, నిర్మాణ వ్యయం, వ్యర్థాలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

గుంటూరు జిల్లాలో చేపడుతున్న ప్రయోగాత్మక ప్రాజెక్టును ఆరు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు.

**గ్రామీణ ఏపీ అభివృద్ధికి కొత్త పునాది** పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు తీసుకురావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో కొత్త దిశగా అడుగులు వేస్తోందని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి కుటుంబానికి ఒక నీడ, ప్రతి ఇంటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికత, గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాది అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

# ఎస్ఎల్‌బీసీ పనుల్లో వేగం.. 2028 జూన్ నాటికి నీటి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎదురైన సాంకేతిక సమస్యలు, పనుల్లో ఏర్పడిన అంతరాయాలను అధిగమిస్తూ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన టన్నెల్‌లో ఇప్పటికే సుమారు 79 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ఇంకా 9.1 కిలోమీటర్ల మేర పనులు మిగిలి ఉన్నాయని చెప్పారు. మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు, ఇంజినీర్లకు తగిన సూచనలు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండతో పాటు పరిసర ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా 30 టీఎంసీలకు పైగా నీటిని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు కూడా ప్రాజెక్టు దోహదపడుతుందని చెప్పారు.టన్నెల్ పనుల్లో భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ఆధునిక పద్ధతులను వినియోగిస్తూ పనులు చేపడుతున్నట్లు వివరించారు. నిర్మాణ సమయంలో కార్మికులు, ఇంజినీర్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంత రైతులకు సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# వెయ్యి రోజులు దాటినా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు..

**మైనారిటీల సంక్షేమంపై నిలదీత**



**సిద్దిపేట జిల్లా, అక్టోబర్ 04:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు దాటినా వాటిని ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు.గజ్వేల్‌లో నిర్వహించిన తెలంగాణ తురక కాశ సంక్షేమ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్‌రావు 90 మంది కాశ కార్మికులకు రాతి కోత యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలకు ప్రతి సంవత్సరం రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కేటాయింపులు, ఖర్చులను తగ్గించిందని ఆరోపించారు.**మైనారిటీ సంక్షేమంపై ప్రశ్నలు** మైనారిటీ గురుకులాల నిర్వహణ సక్రమంగా లేదని హరీశ్‌రావు ఆరోపించారు. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు సకాలంలో అందడం లేదని అన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా, ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

# కరవుతో తెలంగాణ అల్లాడుతోంది.. ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- కరువు మండలాలను ప్రకటించి

**రైతులను ఆదుకోవాలి: కవిత**



**హైదరాబాద్, అక్టోబర్ 04:** తెలంగాణలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.తక్షణమే కరువు మండలాలను ప్రకటించి రైతులకు అవసరమైన సహాయం అందించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రత్యేక మంత్రివర్గ సమావేశం నిర్వహించి కరవు పరిస్థితులపై సమగ్రంగా చర్చించాలని కోరారు. భూగర్భ జలాలు పడిపోవడంతో సాగు, తాగునీటి సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని పేర్కొన్నారు.కృష్ణా జలాల వినియోగం, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితుల్లో రైతులకు, భూగర్భ జలాల పెంపునకు ప్రయోజనం కలిగేదని కవిత పేర్కొన్నారు.

# ఆసియా క్రీడలకు ఘన ముగింపు

**నాగోయా, అక్టోబర్ 04:**జపాన్‌లోని ఐచినాగోయాలో సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరిగిన 20వ ఆసియా క్రీడలు ఆదివారం ఘనంగా ముగిశాయి. నాగోయా సిటీ మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో క్రీడాకారుల పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 85 పతకాలు సాధించారు. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. షూటింగ్, అథ్లెటిక్స్, బాక్సింగ్, హాకీ, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు.ముగింపు వేడుకల్లో తదుపరి ఆసియా క్రీడల ఆతిథ్య బాధ్యతలను ఖతార్‌కు అప్పగించారు. 2030లో 21వ ఆసియా క్రీడలు దోహాలో జరగనున్నాయి. క్రీడాస్ఫూర్తి, అద్భుత ప్రదర్శనలతో సాగిన ఐచినాగోయా ఆసియా క్రీడలు ఘనంగా ముగిశాయి.

# ఉక్రెయిన్‌లో భారత ఫార్మా సంస్థపై రష్యా డ్రోన్ దాడి

**సుమీ, అక్టోబర్ 04:**ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో భారత మూలాలున్న కుసుమ్ గ్రూప్‌కు చెందిన ఔషధ తయారీ కేంద్రంపై రష్యా డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడినట్లు సమాచారం. డ్రోన్ దాడిలో ఫార్మా సంస్థ ప్రధాన భవనం భారీగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి.ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. సైనిక స్థావరం కాని ఔషధ సంస్థను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు. ఔషధాలు, వైద్య సామగ్రి నిల్వ చేసే కేంద్రంపై దాడి జరగడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు.కుసుమ్ గ్రూప్ 1994లో భారతదేశం నుంచి ఉక్రెయిన్‌కు ఔషధాల ఎగుమతులతో కార్యకలాపాలు ప్రారంభించింది. 2009లో సుమీలో ఔషధ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. తాజా దాడితో సంస్థకు భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. నష్టం విలువ కనీసం రూ.400 కోట్ల వరకు ఉండొచ్చని అంచనాలు వెలువడ్డాయి.

# సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యాధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతలో అమెరికా ముందంజలో ఉండేలా ఈ బృందం పనిచేయనుంది.ఈ ప్రత్యేక బృందానికి నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జే క్లేటన్ నేతృత్వం వహించనున్నారు. ఫెడరల్ ట్రేడ్ కమిషన్ చైర్మన్ ఆండ్రూ ఫెర్గూసన్, రక్షణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సహా పలువురు ఇందులో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ బృందం నేరుగా అధ్యక్షుడు ట్రంప్, వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌కు నివేదించనుంది.ప్రపంచ సూపర్ ఇంటెలిజెన్స్ రంగంలో అమెరికా నాయకత్వాన్ని కొనసాగించడం, సాంకేతికతను ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించడం ఈ బృందం ప్రధాన లక్ష్యమని ట్రంప్ తెలిపారు. కృత్రిమ మేధస్సు అభివృద్ధిలో చైనాతో పోటీ నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ భద్రత, ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతికి అనుగుణంగా వ్యూహాలను రూపొందించడంపై బృందం దృష్టి పెట్టనుంది.

# ప్రకృతి సాగులో ఏపీ దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

చౌహాన్ తెలిపారు. బీజామృతం, జీవామృతం వంటి సహజ పద్ధతులతో సాగు చేయడం వల్ల భూసారం పెరగడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. ప్రకృతి సాగును ప్రోత్సహించడం ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాల్లో భాగమని తెలిపారు.ప్రకృతి పద్ధతిలో ఎకరా వరి సాగుకు సుమారు రూ.7 వేలు మాత్రమే ఖర్చవుతోందని రైతు జానకీరామ్ తెలిపారు. రసాయన ఎరువులతో సాగు చేస్తే దాదాపు రూ.25 వేల వరకు ఖర్చవుతుందని వివరించారు. ప్రకృతి సాగుతో పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు పంటలకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తోందని చెప్పారు.

# బడ్జెట్ అంచనాలకు దూరంగా తెలంగాణ రాబడులు

(మొదటి పేజీ తరువాయి)

తక్కువగా నమోదయ్యాయి. 202223లో ప్రభుత్వం రూ.1.93 లక్షల కోట్ల రాబడిని అంచనా వేయ గా.. వాస్తవంగా రూ.1.59 లక్షల కోట్లు మాత్రమే సమకూరాయి. 202324లో రూ.2.16 లక్షల కోట్ల అంచనాకు గాను రూ.1.69 లక్షల కోట్లు, 202425లో రూ.2.21 లక్షల కోట్ల అంచనాకు గాను రూ.1.67 లక్షల కోట్ల రాబడి మాత్రమే నమోదైంది.ప్రధానంగా కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, సహాయ నిధులు, అలాగే పన్నేతర ఆదాయాల్లో అంచనాలువాస్తవ వసూళ్ల మధ్య భారీ వ్యత్యాసం కనిపించింది. 202425లో గ్రాంట్ల రూపంలో రూ.21,636 కోట్ల రాబడిని అంచ నా వేయగా.. రూ.7,913 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. పన్నేతర ఆదాయంలోనూ అంచనా లకు అనుగుణంగా వసూళ్లు జరగలేదు.వరుసగా అంచనాలు, వాస్తవ రాబడుల మధ్య వ్యత్యాసం కొన సాగడం రాష్ట్ర ఆర్థిక నిర్వహణపై ప్రభావం చూపే అంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్స రానికి కూడా తెలంగాణ ప్రభుత్వం రూ.2.41 లక్షల కోట్ల రెవెన్యూ రాబడిని అంచనా వేసింది.

# ప్రజా సమస్యలపై బీజేపీ ప్రజాప్రతినిధులు విఫలం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా రాజకీయ విమర్శలకే పరిమితం కావడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బీజేపీ నేతల తీరును ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు.

# కులగణన కోసం ప్రజా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బీసీల బహిరంగ సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు.తెలంగాణలో ఇప్పటికే సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించి వివరాలను సేకరించామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కూడా బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కిస్తేనే వారికి విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యంలో సముచిత అవకాశాలు కల్పించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో బీసీ, ఓబీసీలకు ప్రత్యేకంగా కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కోరిందని మంత్రి తెలిపారు. గతంలో సరైన కుల వివరాల నమోదు లేకపోవడంతో సేకరించిన సమాచారం ఉపయోగపడని పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్‌లో అలాంటి సమస్యలు రాకుండా శాస్త్రీయ పద్ధతిలో కులాల వారీగా జనాభాను నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు.బీసీల హక్కుల కోసం ప్రజలు, బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జనాభా లెక్కలు స్పష్టంగా ఉంటేనే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సంక్షేమ విధానాలను సమర్థంగా అమలు చేయగలమని ఆయన పేర్కొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఐదుగురు అదుపులో 7,200 రుపాయల నగదు, 7 ద్విచక్ర వాహనాలు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం.**




చర్చ :- అశ్వారావుపేట.అశ్వారావుపేట మండలం కన్నాయిగూడెం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై అశ్వారావుపేట పోలీసులు ఆదివారం ఉదయం దాడి చేశారు. పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అశ్వారావుపేట ఎస్ఐ టీ. యయాతీ రాజు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేపట్టారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.7,200 నగదు, ఏడు మోటార్‌సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దాడిని గమనించిన మరికొందరు వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ టీ. యయాతీ రాజు తెలిపారు. పరారైన వ్యక్తుల కోసం కూడా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# కుమ్మర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



చర్చ:- హుస్నాబాద్: ఆదివారం రోజున హుస్నాబాద్ మండల నూతన అధ్యక్షునిగా నెమలికొండ ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుస్నాబాద్ పట్టణంలో సిద్దిపేట జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు తరిగొప్పుల రామచంద్రం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నాగపురి రమేష్, ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంతోష్, యాదగిరి సంపత్ గణేష్ సంపత్. రాములు శేఖర్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా సముద్రాల సతీష్, కోశాధికారిగా ఇజ్జగిరి అనిల్, ఉపాధ్యక్షుడిగా ఇటికాలముండయ్య, గౌరవ అధ్యక్షుడిగా కనుగుల మోహన్, ఉద్యోగ విభాగ అధ్యక్షునిగా నాంపల్లి సిద్ధిరాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధితులు అప్పగించిన జిల్లా కమిటీ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు కుమ్మర వృత్తి ఐక్యత కులస్తుల సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

# అనంతగిరి ట్రయల్ రన్ లో హుస్నాబాద్ రన్నర్ల ప్రతిభ




చర్చ:- హుస్నాబాద్ : వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో ఆదివారం నిర్వహించిన అవంతిక అనంతగిరి హిల్స్ ట్రయల్ రన్ – 2026' లో హుస్నాబాద్ కు చెందిన రన్నర్లు ప్రతిభ కనబరిచారు. కొండమీది హరిప్రసాద్. బోయిని పృధ్విరాజ్ బత్తుల శ్రీను. 32 కిలోమీటర్ల విభాగాన్ని పూర్తిచేసి పతకాలు సాధించారు సాధించారు. ఇరుగు ఆశి వద్దిరాల శంకర్, ముద్దసాని యుగంధర్ రెడ్డి 16. కిలోమీటర్ల విభాగంలో పరుగులు పూర్తి చేశారు. దట్టమైన అడవులు ఎత్తైన కొండ మార్గాలు సవాల్ గా నిలిచిన మార్గంలో రన్నర్లు లక్ష్యాన్ని చేరుకున్నారు. ప్రకృతి మధ్య సాగిన ఈ పరుగు సాహసం తో పాటు అహల్లాదకరమైన అనుభూతిని అందించిందని హుస్నాబాద్ రన్నర్లు తెలిపారు. ఆరోగ్యం ఫిట్నెస్ తో పాటు ప్రకృతిని ఆస్వాదిస్తూ పరుగును కొనసాగించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించామని పేర్కొన్నారు.

# సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు విడుదల

**పంటల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు.. రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి: మంత్రి తుమ్మల**



చర్చ : కొత్తగూడెం, అక్టోబర్ 4 తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే సాగు చేసిన పంటలను కాపాడేందుకు గోదావరి జలాలను విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు సీతారామ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పంటల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నీటిని అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సాగర్ ఆయకట్టుతోపాటు అశ్వారావుపేట, కొత్తగూడెం, పినపాక, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

ప్రాజెక్టులకు నీటి సరఫరా

పినపాక నియోజకవర్గంలోని తుమ్మల చెరువు ఆయకట్టుతోపాటు వైరా, వెంగళరాయసాగర్, సింగభూపాలెం, లంకాసాగర్ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టుకు గోదావరి జలాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించి పంటలు ఎండిపోకుండా కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు విద్యుత్

పంటలకు నీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. లిఫ్ట్‌ల ద్వారా నీటిని పొలాలకు తరలించి రైతులకు సహకరిస్తామని భరోసా ఇచ్చారు.

నీటిని వృథా చేయొద్దు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న గోదావరి జలాలను పొదుపుగా వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

# పాండవుల గుట్టకు పూర్వ వైభవం తీసుకొస్తాం - జారే

**చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి ప్రణాళిక**
**ములకలపల్లి.**
**దంతెవాడ ఎమ్మెల్యే సోదరులు సత్యనారాయణ కర్మ ఆధ్వర్యంలో వచ్చిన ప్రత్యేక బృందం పరిశీలన.**
**పాండవుల గుట్టను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక.**







చర్చ :- ములకలపల్లి.మండలంలోని నల్లముడి గ్రామంలో ఉన్న పురాతన పాండవుల గుట్టకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా అభివృద్ధి చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ ఎమ్మెల్యే సోదరులు సత్యనారాయణ కర్మ ఆధ్వర్యంలో వచ్చిన ప్రత్యేక బృంద సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పాండవుల గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గుట్ట ప్రాంతంలోని చారిత్రక ప్రదేశాలు, పురాతన ఆలయాలు, దేవాలయాలను బృందం పరిశీలించింది. ఈ ప్రాంతానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తించి పురాతన కట్టడాలు, ఆలయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాటి విశిష్టతను ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పాండవుల గుట్టను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాన్ని చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. పురాతన కట్టడాలు, ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వ సహకారం తీసుకుని, ఈ చారిత్రక సంపదను భవిష్యత్ తరాలకు అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు.

# మట్టి రోడ్లకు మహర్దశ.. సీసీ రోడ్ల పనులకు వేగం

**బతుకమ్మకు ముందే అసంపూర్తి పనులు పూర్తి చేయాలని అధికారులకు వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు సూచన.**





చర్చ :- అశ్వరావుపేట.పేట మున్సిపాలిటీ పరిధిలో మట్టి, గ్రావెల్ రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వేగం పెంచారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు ఏఎస్ఆర్ నగర్‌లో దాదాపు సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయి. అయితే కాలనీ ప్రవేశద్వారం వద్ద సుమారు 20 మీటర్ల మేర రోడ్డు పని మిగిలి ఉండటాన్ని గుర్తించిన వైస్ చైర్మన్ సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అలాగే 20వ వార్డు డ్రైవర్స్ కాలనీలో కనకదుర్గమ్మ ఆలయం సమీపంలో సీసీ రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయి. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో మహిళలు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నవరాత్రుల ప్రారంభానికి ముందే మిగిలిన పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అసంపూర్తి పనులను గుర్తించి వేగంగా పూర్తి చేయించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జూపల్లి రమేష్ బాబు తెలిపారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే రహదారి సమస్యలు తగ్గనున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు, 20వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె. నూర్జహాన్, విజయ్ కుమార్ రెడ్డి, కానూరి మోహన్ రావు, ఎస్.కె. సైదు బాజీ, దండ బత్తుల రమేష్, దోరేపల్లి కరుణాకర్, దాబా రాజు, దేరంగుల చంటి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చచ్చిన చావే..

**కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో స్మశాన వాటిక దుస్థితి.. లక్షలు ఖర్చు చేసి కట్టినా నిరుపయోగం, కాటికాపరి లేదు, స్నానాలకు నీళ్లు లేవు**













కొత్తగూడెం కార్పొరేషన్:పుట్టిన ప్రతి మనిషి చివరకు చేరేది స్మశాన వాటికకే. బతికి ఉన్నప్పుడు ఎన్ని సౌకర్యాలు కల్పించినా, చనిపోయిన తర్వాత కనీసం గౌరవంగా అంత్యక్రియలు జరిపేందుకు కూడా సౌకర్యం లేకపోతే ఆ పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఉన్న స్మశాన వాటిక పరిస్థితి ఇప్పుడు అచ్చం ఇలాగే ఉంది. ఎన్నో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఆ స్మశాన వాటిక నేడు ఎటువంటి వసతులు లేకుండా, కనీసం కాటికాపరి కూడా లేకుండా నిరుపయోగంగా, శిథిలావస్థకు చేరుకుంటోంది.

గతంలో మున్సిపల్, ఇప్పుడు కార్పొరేషన్.. మారని పరిస్థితి..

గతంలో కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ఉన్న ఈ స్మశాన వాటికను అప్పటి ప్రభుత్వం లక్షల రూపాయల నిధులతో అన్ని హంగులతో నిర్మించింది. చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహించడానికి ప్రత్యేక షెడ్లు, కట్టెలు పెట్టుకోవడానికి స్థలం, బంధువులు కూర్చోవడానికి వసతులు కల్పించారు. అయితే నిర్మాణం పూర్తయిన కొద్ది రోజులకే నిర్వహణ లేక అది నిరుపయోగంగా మారింది. ఇప్పుడు మున్సిపాలిటీ కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ అయినా దాని పరిస్థితి మాత్రం అలాగే ఉంది. కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ దాని వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులు శవాన్ని ఈ స్మశాన వాటికకే తీసుకెళతారు. అక్కడ దహన సంస్కారాలు జరిగిన తర్వాత చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు, బంధువులు స్నానాలు చేయడానికి అక్కడ ఎటువంటి సౌకర్యం లేదు. కనీసం ఒక నీళ్ల ట్యాంక్, బాత్రూమ్, చేతులు కడుక్కోవడానికి ట్యాప్ కూడా లేదు. దీంతో అంత్యక్రియలకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, మహిళలు అక్కడ స్నానం చేయలేక ఇబ్బంది పడుతూ ఇళ్లకు వెళ్లిన తర్వాత స్నానం చేయాల్సి వస్తోంది.

సదుపాయాల్లేవ్.. చుట్టూ చెత్తకుప్పలే..

స్మశాన వాటికలో జరిగే కార్యక్రమాలకు కావాల్సిన కనీస వసతులు కూడా లేవు. రాత్రి వేళలో అంత్యక్రియలు చేయాలంటే కరెంట్ సౌకర్యం లేదు. చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూడా కొన్ని చోట్ల కూలిపోయింది. గేటు కూడా సరిగా లేదు. దీంతో రాత్రి వేళలో అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

అంతేకాకుండా స్మశాన వాటిక పరిసరాలు ఇప్పుడు చెత్త డంపింగ్ యార్డ్ గా మారాయి. చుట్టుపక్కల ఉన్న మాంసం దుకాణాలు, కూరగాయల షాపుల నుంచి వచ్చే వ్యర్థాలు, కుళ్లిపోయిన కూరగాయలు, చనిపోయిన జంతువుల కళేబరాలను కూడా అక్కడే డంప్ చేస్తున్నారు. పురపాలక సంఘం మరియు కార్పొరేషన్ నుంచి వస్తున్న చెత్తను కూడా స్మశాన వాటిక పక్కనే డంప్ చేయడం వల్ల అక్కడ దుర్వాసన వెదజల్లుతోంది. అంత్యక్రియలకు వచ్చే బంధువులు ముక్కు మూసుకుని అక్కడ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది చనిపోయిన వ్యక్తిని, వారి కుటుంబాన్ని అవమానించినట్లేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాటికాపరి కూడా లేడు.. చచ్చిన చావే..

సాధారణంగా ప్రతి స్మశాన వాటికలో కాటికాపరి ఉంటాడు. అంత్యక్రియలకు కావాల్సిన ఏర్పాట్లు అతనే చూసుకుంటాడు. కానీ కొత్తగూడెం కార్పొరేషన్ స్మశాన వాటికలో కాటికాపరిని కూడా నియమించలేదు. దీంతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులే కట్టెలు కొనడం, చితి పేర్చడం వంటి పనులు చేసుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం ఉచితంగా కట్టెలు ఇచ్చే పథకం ఉన్నా అవి కూడా ఇక్కడ అందుబాటులో లేవు. పేద కుటుంబాలు డబ్బులు పెట్టి కట్టెలు కొనలేక ఇబ్బంది పడుతున్నాయి. బతికున్నప్పుడు కష్టాలు, చచ్చాక కూడా చావే అన్నట్లుగా పరిస్థితి ఉంది.

మేయర్ స్పందిస్తారా?

కోట్ల రూపాయల బడ్జెట్ తో నడుస్తున్న కొత్తగూడెం కార్పొరేషన్ కనీసం స్మశాన వాటికను కూడా నిర్వహించలేకపోవడం దారుణమని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. స్మశాన వాటిక అంటే కేవలం చనిపోయిన వారికి సంబంధించినది కాదు, అది ప్రతి కుటుంబానికి సంబంధించిన సెంటిమెంట్ అని, దాన్ని గౌరవించాలని వారు కోరుతున్నారు.

ఇప్పటికైనా మేయర్ , కార్పొరేషన్ కమిషనర్ కళ్లు తెరిచి స్మశాన వాటికపై కరుణ చూపించాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే అక్కడ కాటికాపరిని నియమించాలని, స్నానాలకు నీటి వసతి, బాత్రూమ్ లు, కరెంట్ సౌకర్యం, ఉచిత కట్టెల సౌకర్యం కల్పించాలని, చుట్టూ ఉన్న చెత్తను తొలగించి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు




హైదరాబాద్ :హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్-సిటి (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక మార్పులు చేసింది. గతంలో ప్రతిపాదించిన పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ నుంచి జూబ్లీ హిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది.కొత్త ప్రణాళిక ఇదే..తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ-మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది.ప్రణాళిక మార్పునకు కారణాలుకేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. ప్యాకేజీ ×, ×× కింద అంచనా వ్యయం మొదట రూ. 826 కోట్లు కాగా, తర్వాత అది రూ. 1,090 కోట్లకు పెరిగింది. అయితే, ఈ ఏడాది ఆగస్టులో కేబీఆర్ పార్క్ చుట్టూ క్లాక్‌వైజ్ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. నిర్మాణ పనుల కోసం తాత్కాలికంగా మొదలుపెట్టిన ఈ విధానం వల్ల ట్రాఫిక్ కదలికలు మెరుగుపడినట్లు అధికారులు గుర్తించారు. దీంతో, తొలుత ప్రతిపాదించిన అన్ని గ్రేడ్ సెపరేటర్లు అవసరమా అనే దానిపై పునరాలోచనలో పడ్డారు.దీనికి తోడు, పాత ప్రాజెక్టుకు పర్యావరణ, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదురయ్యాయి. కేబీఆర్ పార్క్ ఎకో-సెన్సిటివ్ జోన్ పరిధిలో చెట్ల నరికివేత, తరలింపుపై స్టే రావడంతో పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ తన ప్రణాళికను సవరించింది.ప్రస్తుతానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినప్పటికీ, ఇది తుది నిర్మాణ ప్రణాళిక కాదు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ఇంజనీరింగ్ డిజైన్లు, సవరించిన వ్యయ అంచనాలు ఇంకా సిద్ధం కావాల్సి ఉంది. అనంతరం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపి, ఈపీసీ కమిటీ, జీహెచ్ఎంసీ జనరల్ బాడీ ముందు ఉంచుతారు. ఈ మార్పులతో హైదరాబాద్‌లోని అతిపెద్ద రోడ్డు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులలో ఒకటైన హెచ్-సిటి స్వరూపం గణనీయంగా మారనుంది.

# అఖిల్ కుటుంబానికి యువత ఆపన్నహస్తం



చర్చ:- హుస్నాబాద్: హుస్నాబాద్ మండలం. మీర్జాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల అఖిల్ కుటుంబానికి అంబేద్కర్ నగర్ యువత, బంధువులు శ్రేయోభిలాషులు ఆర్థిక చేయూతను అందించారు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు కలిసి హార్ట్స్ టుగెదర్ ఫర్ ఫ్యామిలీ కేర్ అండ్ సపోర్ట్' పేరుతో ముందుకు వచ్చి అఖిల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. మిర్జాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల అఖిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది ముఖ్యంగా కుటుంబానికి ఆధారంగా ఉన్న అఖిల్ మృతి చెందడంతో ఆయన చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది ఈ నేపథ్యంలో వగల కుటుంబానికి అండగా నిలువాలని సంకల్పంతో అంబేద్కర్ నగర్ యూత్ స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషులు తమ వంతు సహకారాన్ని అందించారు అందరూ కలిసి విరాళాలు సేకరించి. రూపాయలు 1,20,000. రూపాయలను ఆర్థిక సాయాన్ని కుటుంబానికి అందజేశారు. మనిషి. మనిషికి అండగా నిలిచినప్పుడు సమాజంలో మానవత్వం బలపడుతుంది అనే సందేశం తో ఈ కార్యక్రమం కొనసాగింది.

# పోలీస్ అవ్వాలనుకుంటున్నారా సూర్యాపేటలో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ




హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం ఎస్సై, కానిస్టే బుల్ భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి సంబంధించిన దరఖా స్తు ప్రక్రియ సైతం పూర్తయింది. ఈ నేపథ్యంలో అనేక మంది నిరు ద్యోగులు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లోని కోచింగ్? సెంటర్లలో రూ.వేలల్లో ఖర్చు చేస్తూ అక్కడే హాస్టల్?లో చదువుకుంటూ, శిక్షణ తీసుకుంటున్నారు.నిరుపేద యువత ఆర్థిక భారంతో శిక్షణ పొందలేకపోతున్నారు. ఇలాంటి అభ్యర్థుల కోసం సూర్యాపేట జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్? శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా 45 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. గతంలోనూ ఇక్కడ శిక్షణ తీసుకున్న అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించారు.ఇక్కడ శిక్షణ తీసుకోవడం ద్వారా రాత పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్? అందిస్తారు. దీనితో పాటు నిష్ణాతులతో శిక్షణ అందిస్తారు. దేహదారుఢ్యానికి సంబంధించి రన్నింగ్?, లాంగ్? జంప్?, హై జంప్? వంటి వాటిలో శిక్షణ ఇస్తారు. దీనికి అర్హులుగా గుర్తించేందుకు ముందుగా ఎంపిక పరీక్ష నిర్వహిస్తారు.దీనిలో అధిక మార్కులు సాధించిన అభ్యర్థుల్లో 400 మందిని శిక్షణకు ఎంపిక చేస్తారు. ఈ పరీక్షను ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు. దీనికి హాజరయ్యే అభ్యర్థులు రిక్రూట్‌మెంట్ బోర్డుకు సమర్పించిన ఉద్యోగ దరఖాస్తు, ఉచిత శిక్షణకు దరఖాస్తు, ఆధార్ కార్డు జిరాక్స్? తీసుకు రావాల్సి ఉంటుంది.

# హైదరాబాద్‌లో రూ.50 వేల కోట్ల భూమిపై పెద్దల కన్ను - 286 ఎకరాలు రాజీతో కొట్టేసేందుకు కుట్ర

హైదరాబాద్ :చీమలు పెట్టిన పుట్టల్ని పాములు ఆక్రమించినట్లు పైసాపైసా కూడబెట్టి సామాన్యులు కొనుకున్న స్థలాలను బడా వ్యక్తులు సొంతం చేసుకునేందుకు కుయుక్తులు చేస్తున్నారు. రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున రూ.వేల కోట్ల విలువైన భూములను కొట్టేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే కొంతమంది ఇళ్లు నిర్మించుకుని నివసిస్తుండగా, వారిని సైతం బెదిరిస్తున్నారు. ఎలాంటి హక్కులు లేకుండా రాత్రికి రాత్రే ప్రహరీ నిర్మాణాలు చేపట్టి రూ.కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ వ్యవస్థలను అదుపులోకి తెచ్చుకున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఎప్పుడో దశాబ్దాల కింద ఇళ్ల స్థలాలను కొనుగోలు చేసిన మధ్య తరగతి ప్రజలు ఇప్పుడు రాజకీయ నేతల ఒత్తిడిలో నలిగిపోతున్నారు. ఈ భూ వ్యవహారంలో అధికార పార్టీ కీలక వ్యక్తి, ప్రతిపక్షంలో ఉన్న పలువురు నేతలు, పక్క రాష్ట్రానికి చెందిన వైఎస్సార్?సీపీ నేత ఒకరు సూత్రధారులుగా ఉన్నట్లు తెలిసింది. భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెందిన 286 ఎకరాలను వివాదాస్పదం చేసి ప్రత్యామ్నాయ రిజిస్ట్రేషన్? డాక్యుమెంటు సృష్టించి భూమి హక్కులు పొందాలని చూస్తున్నారు. కోర్టుల పేరుతో తిప్పలు పెడుతున్నారు. ఇప్పటికే 22 ఎకరాలకు సంబంధించి మధ్యవర్తిత్వం ద్వారా



సెటిల్‌మెంట్? అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు.ఈ భూమి అసలు కథ ఇదీహైదరాబాద్?లో నివేశన స్థలాల కోసం కొంతమంది చిరుద్యోగులు, మధ్య తరగతి ప్రజలు కలిసి 1961లో భాగ్యనగర్ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి దీని ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్వే నం.1007లో 286 ఎకరాల భూమిని కొనుగోలు చేయడానికి నిర్ణయించుకున్నారు. దీనికి హక్కుదారు నవాబ్ రియాజ్ యార్ జంగ్ అనే వ్యక్తి నుంచి 1974లో కొనుగోలుకు సిద్ధమై వారి వారసుల నుంచి అగ్రిమెంట్ కూడా పొందారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొంత జాప్యం జరిగింది. చివరకు 1991 నుంచి 1998 మధ్య కాలంలో కోర్టు ద్వారా వారికి 70 ఎకరాలు, 50 ఎకరాలు, 25 ఎకరాలు, 22 ఎకరాల చొప్పున మొత్తం 167 ఎకరాలు రిజిస్టర్ అయ్యాయి. మిగిలిన 119 ఎకరాలను రిజిస్టర్ చేయలేదు. ఈ స్థలాల్లో కొంతమంది ఇప్పటికే తమ ఇళ్లను నిర్మించుకున్నారు. కొన్ని ఖాళీగా ఉన్నాయి.హైటెక్ సిటీ నిర్మాణంతో భూములకు రెక్కలుమాదాపూర్‌లో హైటెక్ సిటీ నిర్మాణంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. హైటెక్ సిటీకి అత్యంత సమీపంలో ఉన్న ఈ భూములపై కొంతమంది బడాబాబుల చూపు పడింది. సొసైటీ భూములను సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో ఫేక్? డాక్యుమెంట్లు సృష్టించారు. ఏపీకి చెందిన ఓ ప్రముఖ సిమెంట్ కంపెనీ అధినేత ఇందులో ముఖ్య పాత్ర పోషించాడు. జంగ్ తన భూమిని తన దగ్గర సర్వెంట్‌గా పని చేస్తున్న వలీమ్ అహ్మద్‌కు నోటి మాటగా బహుమతిగా ఇచ్చినట్లు, తిరిగి అతని నుంచే కొనుగోలు చేసినట్లు ఓ సాదా కాగితం బయటకు వచ్చింది.దాన్ని జంగ్ మనవడు హాషీమ్ రిజిస్టర్ చేయించినట్లు అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఒకటి పుట్టింది.

# ఫామ్ 7తో ఓట్లు తొలగించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర

హైదరాబాద్, అక్టోబర్ 04:

ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫామ్ 7 ద్వారా ఓట్లు తొలగించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎంపీ ఒవైసీ మాట్లాడుతూ.. ఫలానా ఓటర్ పేరు తొలగించాలని ఫామ్ 7 సమర్పిస్తున్నారని తెలిపారు. కానీ ఆ అప్లికేషన్ ఎవరూ ఇచ్చారో వివరాలు వద్ద ఉండటం లేదని పెదవి విరిచారు.దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం (ఈసీ)ని ఆయన డిమాండ్ చేశారు. ఈ డ్రామా ఇలాగే కొనసాగితే.. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌ను మించి హైదరాబాద్‌లో



ఆందోళనలు చేస్తామని ఈసీని అసదుద్దీన్ ఒవైసీ హెచ్చరించారు. ఈ అంశంపై ఎంఐఎం మౌనంగా ఉండబోదని ఈసీకి ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు.మరో వైపు మహారాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం ఎస్ఐఆర్ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియతో దొడ్డిదారిన జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్సీ)గా మార్చాలని చూస్తుందని మండిపడ్డారు. తమ పార్టీ మొదటి నుంచి ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఎన్ఆర్సీ అమలు చేయడానికి ఇదే ప్రక్రియను ప్రాతిపదికగా తీసుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు.దీని వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. ఈ ఎస్ఐఆర్‌ను తేలికగా తీసుకోవద్దని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా ఓటు హక్కుతోపాటు పౌరసత్వం కూడా కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలను ఎంఐఎం చీఫ్ ఒవైసీ హెచ్చరించారు.

# ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం




హైదరాబాద్, అక్టోబర్ 04

: ఇండిగో విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. పుణె నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో 6జు352 విమానాన్ని గాలిలో పక్షి ఢీ కొట్టింది. దీంతో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి.. విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. అనంతరం విమానాన్ని నిపుణులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానం ముందు భాగంలో సొట్ట ఏర్పడినట్లు గుర్తించారు.పక్షి ఢీకొనడం వల్లే ఈ నష్టం జరిగినట్లు నిపుణులు ప్రాథమికంగా నిర్ధారించారు. పైలట్ అప్రమత్తతతో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిందని తెలుస్తోంది. మరో వైపు విమానంలో తలెత్తిన సాంకేతిక కారణాల వల్ల చండీగఢ్ సర్వీసును నిలిపివేస్తున్నట్లు విమానాశ్రయం అధికారులు వెల్లడించారు.

# రైతులకు సరిపడా విద్యుత్ అందించాలని బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



సూర్యాపేట : రైతులకు వ్యవసాయానికి సరిపడా కరెంటు అందించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్ తండ వద్ద ఉన్న సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని వాపోయారు.అసలే వర్షాకాలంలో వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నకు, కరెంటు కోతలు మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం

హైదరాబాద్ సిద్దిపేట జిల్లా, అక్టోబరు 4 : కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు.మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు



నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్నసాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తితే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తకపోవడంతో మల్లన్నసాగర్‌కు నీరం దడం లేదని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. మల్లన్నసాగర్ పనుల్లో ఇంకా 5 శాతం వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కోర్టు కేసులు పరిష్కరించి మిగిలిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు భారీ పైపులైన్లు వేశారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు కేసీఆర్ హయాంలో ఇళ్లు, మౌలిక వసతులు కల్పించామని ప్రస్తావించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని, వెయ్యి రోజులు దాటినా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఎన్నికల హామీ ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో 2.50 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ఏటా రూ.2,600 కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి చెక్కుల కోసం రాష్ట్రంలో 2 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పట్టుబట్టారు.

# నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత.. ప్రత్యేక పూజలు



**అనకాపల్లి, అక్టోబర్ 4:** నగరంలోని నూకాంబికా అమ్మవారిని హోంమంత్రి అనిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నూకాంబికా ఆలయానికి చేరుకున్న హోం మంత్రి అనితకు స్థానిక నాయకులు.. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆలయంలోకి వెళ్లి నూకాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం అందించారు. అమ్మవారి ఆశీస్సులు పొందిన అనంతరం ఆలయ అధికారులు హోం మంత్రి అనితకు నూకాంబికా అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు.. అర్చకులు ఆమెకు ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు.హోం మంత్రి అనితతో కలిసి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కూడా నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్నారు. ఇద్దరూ కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయానికి వచ్చిన హోంమంత్రి అనితకు స్థానిక నాయకులు.. అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని హోం మంత్రికి అందజేశారు. కుటుంబ సమేతంగా నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత అనంతరం ఆలయ ప్రాంగణం నుంచి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై 50% పరిమితి నిబంధనేమీ కాదు సుప్రీంకోర్టులో ప్రభుత్వం సవాల్

**అమరావతి**స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అన్నివేళలా వర్తించదని సరైన వివరాలుంటే అంతకు మించొచ్చని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. పట్టణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 49.24 శాతానికే పరిమితమైనా హైకోర్టు కొట్టేయడాన్ని ఆక్షేపించింది. జీవోలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకొని తగిన న్యాయం చేయాలని పిటిషన్‌లో కోరగా వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి జారీచేసిన జీవోల్ని కొట్టేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ మేరకు దాఖలు చేసిన పిటిషన్‌లో కొన్ని అభ్యంతరాలు లేవనెత్తింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తప్పనిసరిగా కొనసాగించాల్సిన నిబంధనేమీ కాదని, సరైన డేటా ఉంటే అంతకు మించి వెళ్లొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పులిచ్చిందని పిటిషన్‌లో ప్రస్తావించింది. ప్రభుత్వం ఇచ్చిన జీవోలతో గ్రామీణ స్థానిక సంస్థల రిజర్వేషన్లు 61.08 శాతానికి చేరినా పట్టణ స్థానిక సంస్థల రిజర్వేషన్లు మాత్రం



49.24 శాతానికే పరిమితమవుతున్నాయని వివరించింది. అయినా హైకోర్టు 50 శాతం పరిమితి పేరుతో రెండు జీవోలనూ కొట్టేయడం సరికాదని ఆక్షేపించింది.అన్ని వివరాలు సేకరించాము: సమగ్ర కుటుంబ సర్వే వివరాలతో ప్రభుత్వం కొన్ని విషయాలను పిటిషన్‌లో పొందుపరిచింది. 2025 డిసెంబరు నుంచి సమగ్ర ఏకీకృత కుటుంబ సర్వే నిర్వహించామని రాష్ట్ర జనాభా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగం, ఇళ్లు, ఆస్తుల స్థితిగతులతోపాటు అన్ని వివరాలు సేకరించామని వివరించింది. 2026 జూన్‌లో ఈ వివరాలను స్థానిక సంస్థల ముందుంచి ప్రజలు ధ్రువీకరించుకొనే వెసులుబాటు కల్పించామని తెలిపింది. 39 అంశాలపై సామాజిక ధ్రువీకరణ చేపట్టామన్న ప్రభుత్వం ఈ డేటా ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీలు దాదాపు 50.42 శాతం గ్రామీణ ప్రాంతాల్లో 48.84 శాతం పట్టణ ప్రాంసామాజిక ధ్రువీకరణ చేపట్టామన్న ప్రభుత్వం తాల్లో 54.35 శాతం ఉన్నట్లు తేలిందని పేర్కొంది. ఈ మేరకు బీసీలకు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 1/3వ వంతు గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రెండు జీవోలు జారీ చేశామని పిటిషన్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది.అయితే సుప్రీంకోర్టు గతంలో కె.కృష్ణమూర్తి, వికాస్ కిషన్‌రావ్ గాప్లీ, సురేష్ మహాజన్, బిర్రు ప్రతాప్‌రెడ్డి కేసుల్లో ఇచ్చిన తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదంటూ జీవోలను ప్రతివాదులు హైకోర్టులో సవాల్ చేశారని వివరించింది. ఆ తీర్పులు వెలువడే నాటికి, నేటికీ పరిస్థితులు మారినట్లు సమగ్ర కుటుంబ సర్వే తేల్చిందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రాజకీయ రిజర్వేషన్లను కేవలం జనాభా ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా చేపడుతున్నట్లు హైకోర్టుకు చెప్పినప్పటికీ రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే కారణంతో ఆ రెండు జీవోలను కొట్టేసిందని ఆక్షేపించింది.హైకోర్ట్ పూర్తిగా తిరస్కరించడం సరికాదు: కె. కృష్ణమూర్తి, వికాస్ గాప్లీ కేసుల్లో సుప్రీంకోర్ట్ తీర్పుల ప్రకారం సమకాలీన, లోతుగా విచారించి సేకరించిన డేటా అందుబాటులో ఉంటే రిజర్వేషన్లు 50 శాతం మించొచ్చని ప్రభుత్వం పిటిషన్‌లో ప్రస్తావించింది.యూనియన్ ఆఫ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పిచ్చిందని గుర్తుచేసింది.

# పేదల ఇళ్ల నిర్మాణంలో 3ఔ శకం బుర్రిపాలెంలో భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు

**అమరావతి:** పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం మరో ముందడుగు వేస్తోంది. కొత్తగా 3 లక్షల గృహనిర్మాణాలకు నేడు పునాది చేస్తోంది. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి సీఎం చంద్రబాబు గుంటూరు జిల్లా బుర్రిపాలంలో శంకుస్థాపన చేయనున్నారు. దేశంలోనే తొలిసారి పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపడుతున్న 3ఔ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు.ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన 2.0 కింద రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల 3 లక్షల ఇళ్లు కేటాయించింది. వీటి నిర్మాణంలో జాప్యం లేకుండా వెంటనే పనులు ప్రారంభించేస్తోంది. సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఉదయం 10 గంటల 40 నిమిషాలకు గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెంలో శంకుస్థాపన చేస్తారు. ఇదే సమయంలో దేశంలోనే తొలిసారి ప్రయోగాత్మకంగా చేపడుతున్న 3డీ ఇళ్ల నిర్మాణానికి పునాది రాయి వేస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. సభకు



ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి.3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ద్వారా పేదల గృహ నిర్మాణంలో కొత్త అధ్యాయం రాష్ట్రం నుంచే మొదలవుతోంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, జూ×=– – జదీ=× రూర్కీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా, ఈ ప్రాజెక్టు చేపడుతున్నాయి. బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెం గ్రామాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో 177 ఇళ్లు నిర్మించనున్నారు. 3డీ టెక్నాలజీ వల్ల నిర్మాణ సమయంతో పాటు శ్రమ, నిర్మాణ వ్యర్థాలూ తగ్గుతాయని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. గృహ నిర్మాణాన్ని వేగవంతం చేసి, వచ్చే మార్చి నాటికి మరో నాలుగు లక్షల 20 వేల గృహాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది."రాష్ట్రానికి మూడు రెట్లు అధికంగా పేదలకు ఉపయోగపడే ఇళ్లు కేంద్రం కేటాయించింది. దేశంలోనే కాదు ప్రపంచం లోనే మొట్ట మొదటిసారిగా ప్రయోగాత్మకంగా బుర్రిపాలెంలో 3డీ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి సీఎం చంద్రబాబు నేడు బుర్రిపాలంలో శంకు స్థాపన చేస్తారు" – పెమ్మ సాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రిముఖ్య మంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి చేతుల మీదుగా బుర్రిపాలెంలో ఇళ్ల కేటాయింపు, 3డీ గృహ నిర్మాణ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం అవుతా యని, నమూనా నిర్మాణాల విశ్లేషణ అనంతరం మరిన్ని చోట్ల అమలుకు ప్రయత్నిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కంప్యూటర్ ఆధారిత డిజైన్ రూపొందించి, నిర్మాణం చేపట్టే విధానంపై ఏడాదిన్నరగా సీబీఆర్?ఐ స్టార్టప్ సంస్థతో కలిసి పనిచేస్తున్నామని, ఇప్పటికే ఒక 3డీ ఇంటిని నిర్మించి అందులో ఎదురైన అంశాలను గుర్తించి అవసరమైన మార్పులు చేశామన్నారు. ఈ ఆధునిక విధానం ద్వారా తక్కువ సమయంలో, దుబారా ఖర్చు తగ్గించుకుని నాణ్యమైన ఇంటిని అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశముందని వివరించారు.

# జగన్ హయాంలో ఎన్నికల్లో అరాచకాలు, గొడవలు సృష్టించారు

**కర్నూలు జిల్లా, అక్టోబరు 4 :**



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి ఫరూక్ తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఆయా ఎన్నికల్లో అరాచకాలు, గొడ వలు సృష్టించారని ధ్వజమెత్తారు. తమను బెదిరించి, అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. తాము స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వ పథకాలను, తాము చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో ఒకసారి ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈరోజు (ఆదివారం) కర్నూలు జిల్లాలో మంత్రి ఫరూక్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మంత్రి ఫరూక్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు హయాంలో ముస్లింల కోసం కమ్యూనిటీ హాళ్లు, షాదీఖానాలను కట్టించారని పేర్కొన్నారు. నంద్యాలలో ఎన్టీఆర్ పేరుతో షాదీఖానాను అప్పట్లో ప్రారంభించామని ప్రస్తావించారు. 1986లో కర్నూలులో ఏపీలోనే మొదటిసారిగా షాదీఖానా ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు షాదీఖానాలకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రూ.60 కోట్ల దాకా నిధులు మంజూరు చేశామని చెప్పారు.

# పబ్ జీ ఆడుకునే జగన్‌కు ఏపీ అభివృద్ధిపై అవగాహన శూన్యం

**అమరావతి, అక్టోబరు 4 :**



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు, రాయలసీమ అభివృద్ధిపైనా విషప్రచారమేనా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేయడమంటే దెయ్యాలు వేదాలు వల్లించడమేనని ఎద్దేవా చేశారు. (ఆదివారం) అమరావతి వేదికగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.తాడేపల్లిలో పబ్ జీ ఆడుకునే జగన్‌కు రైతుల సంక్షేమం, అభివృద్ధి పట్ల అవగాహన శూన్యమని మంత్రి విమర్శించారు. ఉద్యాన రంగంలో 17 శాతం నుంచి 21 శాతం వృద్ధి సాధించామని.. ఈ గణాంకాలే తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఉద్ఘాటించారు. లక్ష కోట్ల పెట్టుబడులకు, బడ్జెట్ కేటాయింపులకు తేడా తెలియదా జగన్? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

# ఇంద్రకీలాద్రిపై దసరా సందడి - శరన్నవరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు

ఇంద్రకీలాద్రిపై జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా, సీపీ రాజశేఖరబాబు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో శీనా నాయక్ తో కలిసి పరిశీలించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల మళ్లింపు మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు.శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు: ఈ నెల 14వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అమ్మవారి దర్శనానికి రానున్న నేపథ్యంలో ప్రొటోకాల్‌కు అనుగుణంగా పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. 24 గంటలూ పర్యవేక్షణ కోసం కంట్రోల్ అండ్



కమాండ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సీసీటీవీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచుతామని చెప్పారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా భక్తుల నుంచి అభిప్రాయాలు సేకరించడంతో పాటు చిన్నారులకు చైల్డ్ ట్యాగ్‌లు అందించనున్నట్లు తెలిపారు. తప్పిపోయిన పిల్లలను త్వరగా గుర్తించేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు.ఏఐతో నిఘా – 3,500 మందితో బందోబస్తు: ఉత్సవాల్లో ఈసారి సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు విజయవాడ సీపీ రాజశేఖరబాబు తెలిపారు. ఏఐ ఆధారిత డిస్‌ప్లే బోర్డులు, యాక్సెస్ కంట్రోల్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అనధికారిక ప్రవేశాలను అడ్డుకునేలా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామని, క్రౌడ్ అనలిటిక్స్ ద్వారా రద్దీ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయనున్నామని పేర్కొన్నారు. ఉత్సవాల బందోబస్తు కోసం 3,500 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు."దసరా ఉత్సవాలకు ఏఐ ఆధారిత డిస్‌ప్లే బోర్డులు, యాక్సెస్ కంట్రోల్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నాం. అనధికారికంగా ఎవరూ లోపలికి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం. క్రౌడ్ అనలిటిక్స్ ద్వారా భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం. సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తూ 3,500 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం" – రాజశేఖరబాబు, విజయవాడ సీపీస్వచ్ఛ దసరాకు ప్రాధాన్యం: దసరా ఉత్సవాల కోసం 1,400 మంది పారిశుద్ధ్య కార్మికులను సెక్టార్ల వారీగా కేటాయిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. జాతీయ సరస్ మేళా ఉన్నందున ఆయా పరిసరాల్లోనూ ప్రత్యేక్య బృందాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

# సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోవడానికి వీల్లేదు - పోలీసులకు హైకోర్టు హెచ్చరిక

భూములు, ఆస్తి తగాదాలు, సివిల్ వివాదాలు, ముఖ్యంగా సివిల్ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడానికి వీల్లేదని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సివిల్ కేసుల్లో పౌరుల హక్కులను నిర్ణయించే పరిధి పోలీసులది కాదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఇటీవల ఒక కీలక తీర్పును వెలువరించారు.
వివిధ జిల్లాలకు చెందిన పోలీసులు తమ సివిల్ వివాదాల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారని, ముఖ్యంగా సివిల్ కోర్టుల్లో దావాలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కలగజేసుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారంటూ హైకోర్టులో ఏడు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై సమగ్ర విచారణ జరిపిన న్యాయమూర్తి పౌరుల వ్యక్తిగత, సివిల్ హక్కుల రక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. పౌరుల సివిల్ హక్కుల్లో పోలీసుల జోక్యం వివిధ రకాల సమస్యలకు, అశాంతికి దారితీస్తుందని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు.మార్గదర్శకాలను పోలీసులు తప్పనిసరిగా పాటించాల్సిందే : శాంతిభద్రతల పరిరక్షణ, చట్ట ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా చూసేందుకు మండల, డివిజన్, జిల్లా స్థాయి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లకు చట్టప్రకారం తగిన ఆదేశాలు ఇచ్చే అధికారాలు ఉన్నప్పటికీ ఒక వివాదం సివిల్ కోర్టు పరిధిలోకి వెళ్లిన తర్వాత వారు ఆ అధికారాలను వినియోగించడానికి వీల్లేకుండా పోతుందని స్పష్టం చేశారు. పౌరుల సివిల్ హక్కులను నిర్ణయించే సర్వాధికారాలు కేవలం సివిల్ కోర్టులతో పాటు చట్టబద్ధంగా ఏర్పాటైన ఫోరాలకు మాత్రమే ఉంటాయని న్యాయస్థానం గుర్తుచేసింది.సివిల్




వివాదాల విషయంలో పోలీసులు ఏ పరిధి వరకు వ్యవహరించాల్సి గతేడాది అక్టోబరు 24న రాష్ట్ర డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు జారీ చేసిన ఆ ఉత్తర్వులను, గైడ్‌లైన్స్‌ను రాష్ట్రంలోని పోలీసులందరూ విధిగా, తప్పనిసరిగా పాటించాల్సిందేనని హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. పోలీసుల విధులకు, కోర్టుల పరిధికి మధ్య ఉన్న లక్ష్మణ రేఖను దాటవద్దని హెచ్చరించింది.

# పల్నాడు జిల్లాలో ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై దాడి



**అమరావతి :** ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై దాడికి పాల్పడిన సంఘటన ఏపీలోని పల్నాడు జిల్లా గురజాలలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే..మాచర్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓ మహిళ మాడుగుల అడ్డరోడ్డు వద్ద ఆపాలని కోరింది. అయితే బస్సు డ్రైవర్ అక్కడ కాకుండా ముందుకెళ్లి బస్సు ఆపాడు.సదరు డ్రైవర్, కండక్టర్ డ్యూటీ మారగా బస్సు తిరుగు ప్రయాణంలో మహిళ, ఆమె కుటుంబ సభ్యులు బైక్‌లతో బస్సును అడ్డుకున్నారు. డ్రైవర్, కండక్టర్‌పై కోడి గుడ్లతో దాడికి పాల్పడ్డారు. కండక్టర్ సోమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విజిలెన్స్ విచారణ- హోంమంత్రి ఆదేశం




ఓట్ల చోరీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు సంబంధించిన ఓ పాత కేసులో కేరళం హోంమంత్రి రమేశ్ చెన్నితాల విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు 2006లో స్టేట్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా జ్ఞానేశ్ కుమార్ పనిచేసిన సమయంలో జరిగిన అవకతవకలపై ఈ దర్యాప్తు జరగనుంది. కేరళ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్ కింద ఎంసీ రోడ్డు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ప్యాటీ- బెల్ కన్సార్టియానికి చెందిన మలేసియా సివిల్ ఇంజనీర్ లీ సీ బీన్ ఆత్మహత్యకు సంబంధించిన వ్యవహారంలో ఈ విచారణ చేస్తారు. లీ రాసిన సూసైడ్ నోట్‌లో జ్ఞానేశ్ కుమార్ పేరు ఉన్నట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో బాహ్య ఒత్తిళ్ల కారణంగా ఈ కేసును తప్పుదోవ పట్టించారనే ఆరోపణల నేపథ్యంలో తాజాగా విజిలెన్స్ దర్యాప్తునకు కేరళం హోంమంత్రి ఆదేశాలు ఇచ్చారు. జ్ఞానేశ్ కుమార్ ప్రమేయం ఉన్న ఈ కేసులో బయటి వ్యక్తుల ప్రభావం, తదితర ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రమేశ్ చెన్నితాల నేరుగా విజిలెన్స్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు హోంమంత్రి కార్యాలయం వెల్లడించింది. 2006లో జ్ఞానేశ్ కుమార్ పీడబ్ల్యూడీ కార్యదర్శిగా ఉన్న సమయంలో జరిగినట్లు చెబుతున్న అవకతవకలపై విజిలెన్స్, అవినీతి నిరోధక బ్యూరో (వీఏసీబీ) ద్వారా విచారణ జరిపించాలని హోంమంత్రి ఆదేశించారు. గతంలో వీఏసీబీ నిర్వహించిన ప్రాథమిక విచారణకు సంబంధించిన అన్ని ఫైళ్లను హోంశాఖ కోరినట్లు సమాచారం. అప్పటి విచారణ బాహ్య ఒత్తిడి కారణంగా దారి తప్పిందన్న ఆరోపణలను పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించారు. ఈ కేసులో బాహ్య ప్రభావం ఉందన్న ఆరోపణ తీవ్రమైనదని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విచారణ పూర్తయిన తర్వాత ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ డైరెక్టర్‌కు సూచించారు. సీఈఓలు ఆదేశాలను వెల్లడించాలి: చిదంబరంఇదిలా ఉండగా, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. వివిధ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు (సీఈఓలు) తమకు అందిన ఆదేశాలపై బహిరంగంగా వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. ఏఎన్ఐతో మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే ఈ అంశంపై మాట్లాడారని చిదంబరం తెలిపారు. మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి ఈ విషయంపై స్పందించారని చెప్పారు. ఒడిశా ప్రధాన ఎన్నికల అధికారి ముందస్తు పదవీ విరమణ కోసం తన రాజీనామా పత్రాన్ని సమర్పించారని పేర్కొన్నారు. ఇతర హైకోర్టులు లేదా సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాల సీఈఓలను విచారించడం లేదా పిలవడం ప్రారంభించే ముందే తమకు ఎలాంటి ఆదేశాలు వచ్చాయి, అవి ఎప్పుడు వచ్చాయి, వాటిని ఎలా అమలు చేశారనే విషయాన్ని అధికారులు వెల్లడించాలని చిదంబరం కోరారు. "ఎస్ఐఆర్ ప్రక్రియ చట్టవిరుద్ధమని స్పష్టంగా తెలుస్తోంది. వారు ఆ విషయాన్ని ఎత్తి చూపారా? ఎత్తి చూపినప్పటికీ ఎన్నికల సంఘం లేదా ప్రధాన ఎన్నికల కమిషనర్ వారి నిర్ణయాన్ని తోసిపుచ్చారా? వారు ఇప్పుడు మాట్లాడాలి. మాట్లాడటానికి ఇదే సరైన సమయం" అని చిదంబరం అన్నారు. ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలుఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల్లో ఓటర్ల జాబితాలు, ఓటరు నమోదు, సాంకేతిక వ్యవస్థలకు సంబంధించిన నిర్ణయాలపై కనీసం 14 వేర్వేరు సందర్భాల్లో అధికారికంగా అభ్యంతరాలు నమోదు చేశారని ఓ మీడియా సంస్థ గతంలో నివేదించింది. ఈ అభ్యంతరాలు ఫారం-6 సమర్పణలు, ఓటర్ల తొలగింపు, కేంద్ర ఓటర్ల జాబితా డేటాబేస్‌లకు ప్రాప్యత వంటి అంశాలకు సంబంధించినవిగా పేర్కొంది. అయితే సంస్థాగత విభేదాల ఆరోపణలను భారత ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. తీసుకున్నామని ఎన్నికల సంఘం పేర్కొంది. జ్ఞానేశ్ రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్రప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా భారత కూటమి తన దేశవ్యాప్త ప్రచారాన్ని ముమ్మరం చేస్తోంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 6న నిరసన కార్యక్రమంతో పాటు నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రణాళికలు రూపొందించాయి.

# వాళ్లకు ఓటేస్తే మహిళలను కించపర్చే వారికి మద్దతిచ్చినట్టే



**ధారాపురం:** టీవీకే ఎమ్మెల్యే అభ్యర్థి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ పై తమిళనాడు సీఎం ( జోసెఫ్ విజయ్ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. త్వరలో ఉప ఎన్నికలు జరగనున్న ధారాపురం నియోజకవర్గ ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థి సత్యభామ కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సత్యభామపై స్టాలిన్ చేసిన కామెంట్ల గురించి సీఎం విజయ్ ప్రస్తావించారు. ఒక మహిళను కించపర్చేలా స్టాలిన్ మాట్లాడారని విమర్శించారు. డీఎంకే, దాని మిత్రపక్ష పార్టీలకు ఓటు వేయడమంటే మహిళలను అవమానించే వారికి మద్దతు ఇవ్వడమేనని అన్నారు. ఈ విషయం తాను ముందే చెప్పానని తెలిపారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తాను ఆ మాట అనలేదని, మొన్న ఏం జరిగిందో ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. మా సోదరి సత్యభామ గురించి స్టాలిన్ నీచమైన మాటలు మాట్లాడారని విమర్శించారు. ఆయనే కాదు ఆయన పార్టీకి చెందిన నేతలందరు కూడా ఆయన లాగే బహిరంగ వేదికలపై మహిళల గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తన గురించి ఏం మాట్లాడిన భరిస్తానని, మాట్లాడితే ఊరుకోనని హెచ్చరించారు.

## లారీని ఢీకొట్టిన సైనికుడి మృతదేహాన్ని తరలిస్తున్న ఆర్మీ అంబులెన్స్.. జవాన్ కుమారుడు సహా నలుగురు మృతి



**లక్నో:** ఒక సైనికుడి మృతదేహాన్ని తరలిస్తున్న ఆర్మీ అంబులెన్స్ అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టింది. జవాన్ కుమారుడు, బంధువులు, డ్రైవర్ సహా నలుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. మరణించిన సుబేదార్ మేజర్ సత్యవాన్ మృతదేహాన్ని ఆర్మీ అంబులెన్స్‌లో చండీగఢ్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలో ఉన్న ఆయన స్వగ్రామం గలియా దుద్దైల్లాకు తరలిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో అయోధ్య-సుల్తాన్‌పూర్ సరిహద్దు సమీపంలోని హలియాపూర్ ప్రాంతంలో పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే పక్కన నిలిచి ఉన్న లారీని వెనుక నుంచి ఆర్మీ అంబులెన్స్ వేగంగా ఢీకొట్టింది. అందులో ప్రయాణించిన ఆ సైనికుడి ఏకైక కుమారుడైన 28 ఏళ్ల గౌరవ్ సింగ్, అంబులెన్స్ డ్రైవర్ 30 ఏళ్ల జస్పాల్ అక్కడికక్కడే మరణించారు. సైనికుడి సోదరుడైన 35 ఏళ్ల రాజన్ చౌదరి, మేనల్లుడైన 40 ఏళ్ల రామ్ సమూజ్ సింగ్, అయోధ్య జిల్లాలోని పిత్లా-కుమార్‌గంజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. మరోవైపు ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నలుగురి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల కుటుంబాలకు ఈ సమాచారం అందించారు. ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసేవరకు సుబేదార్ మేజర్ సత్యవాన్ మృతదేహం ఉన్న శవపేటికను హలియాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. జిల్లా కలెక్టర్ ఇంద్రజీత్ సింగ్, సుల్తాన్‌పూర్ ఎస్పీ వినీత్ జైస్వాల్ స్థలాన్ని సందర్శించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళల పట్ల పోలీసుల అసభ్య ప్రవర్తనపై అమిత్ షా సమాధానం చెప్పాలి



**న్యూఢిల్లీ::** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శనివారం జరిగిన నిరసనల్లో మహిళా జర్నలిస్టుల పట్ల పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ విషయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

"జంతర్ మంతర్ వద్ద ఒక పోలీసు అధికారి దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని ఒక మహిళా జర్నలిస్ట్ ఆరోపించారు. అయినప్పటికీ, ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. అది పోలీసుల ప్రాథమిక విధి కాదా? గంటల తరబడి వందలాది మంది జర్నలిస్టులు అక్కడే బైఠాయించారు. జర్నలిస్టుల కెమెరాలను లాక్కున్నారు, అంతటితో ఆగకుండా వారిని అక్కడినుంచి ఈడ్చుకెళ్లారు. ఇది మొదటిసారి కాదు, గతంలో కూడా పోలీసు అధికారులు మహిళలతో హేయమైన దుష్ప్రవర్తనకు పాల్పడిన వీడియో ఆధారాలను మనం చూశాం."- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతప్రభుత్వం అసలు ఎవరికి రక్షణ కల్పిస్తోంది!మహిళలను రక్షించాల్సిన పోలీసులే వారికి వ్యతిరేకంగా చేతులు ఎత్తుతున్నారని రాహుల్? ఆరోపించారు. కేవలం శనివారం ఒక్కరోజే వందలాది మంది నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అన్నారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు నమోదు చేయలేదని, అసలు ఈ ప్రభుత్వం ఎవరికి రక్షణ కల్పిస్తోందని రాహుల్ మండిపడ్డారు. ఈ విషయంపై అమిత్ షా సమాధానం చెప్పాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. మరోవైపు, లెఫ్ట్ వింగ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) కూడా ఇదే విధమైన ఫిర్యాదు చేసింది. "మహిళా నిరసనకారులు, జర్నలిస్టులు, న్యాయవాదులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. పోలీసు సిబ్బంది తమను అసభ్యంగా తాకారని పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు. మహిళలకు న్యాయం చేకూరుస్తామని చెప్పుకునే పోలీసు యంత్రాంగం, కనీసం జనసందోహాన్ని నియంత్రించే ప్రాథమిక విధానాలను కూడా పాటించలేకపోయింది. నిరసనలో పాల్గొన్న మహిళలను బహిరంగంగా దూషించడమే కాకుండా, వారి పట్ల అత్యంత దారుణంగా ప్రవర్తించారు" అని ఏఐఎస్ఏ ఒక ప్రకటనలో తెలిపింది. లక్ష్యంతో 'సత్యాగ్రహ' అనే డిజిటల్ వేదికను రాహుల్ గాంధీ శనివారం ప్రారంభించారు. మహాత్మా గాంధీ 157వ జయంతి మరుసటి రోజున ఆయన ఈ 'సత్యాగ్రహ' వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. సత్యాన్ని అణగదొక్కేచోట ప్రజలకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వంపై తమ నిరసనలను నమోదు చేసేందుకు ఈ వెబ్?సైట్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఫలితంగా ఆందోళనలన్నీ ఒకే వేదికపైకి వస్తాయని తెలిపారు."దేశవ్యాప్తంగా ప్రజలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారు. అయితే తరచూ ఒంటరిగానే పోరాడాల్సి వస్తోంది. ముఖ్యంగా 'జెన్-జెడ్' యువత, విద్యార్థులు, రైతులు, ఆదివాసీలు, దళితులు, మహిళలు ఇలా ప్రతి పోరాటానికి ఒక ప్రత్యేక కథనం ఉంటుంది. కానీ వారంతా ఒంటరిగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. ఒంటరి గళాన్ని అణచివేయడం సులభం. కాబట్టి ఈ గళాలన్నింటినీ ఒకే మ్యాప్‌పైకి తీసుకురావడమే 'సత్యాగ్రహ' కార్యక్రమం ఉద్దేశ్యం. సత్యమే గొప్ప ఆయుధమని బాపూజీ మనకు ఎప్పుడో బోధించారు. కానీ సత్యం పక్షాన కలిసి నిలబడటం కూడా అంతకంటే గొప్ప ఆయుధం. మీరు కూడా ఏదైనా అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతుంటే, మీ కథనాన్ని ఈ వెబ్‌సైట్‌లో పంచుకోండి" అని రాహుల్? సూచించారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల కోసం పనిచేయడం తన బాధ్యత అని రాహుల్? చెప్పారు. ప్రజలకు అండగా నిలవడానికి పార్లమెంటులో, వీధుల్లో, లేఖల ద్వారా లేదా ఎక్కడ అవసరమైతే అక్కడ తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రధాని హోదాలో హసీనానే మా దేశానికి వచ్చారు




**బంగ్లాదేశ్ :**బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి ఆమె దేశానికి అప్పగించేందుకు టైంఫ్రేమ్ (గడువు) ఏమీ లేదని బంగ్లాదేశ్‌కు భారతీయ హై కమిషనర్ దినేష్ త్రివేదీ అన్నారు. ఈ విషయంలో హసీనాకు ఎవరూ టైంఫ్రేమ్ ఇవ్వలేదని, భారత్ కూడా ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. హసీనాను తిరిగి తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ చేస్తున్న వినతిపై త్రివేదీ స్పందించారు. బంగ్లా చేసిన విజ్ఞప్తిని ఒక చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఓ ప్రైవేటు సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు."హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ అదేపనిగా రిక్వెస్ట్ చేస్తోంది. అయితే, హసీనా అప్పగింత విషయంలో ఒక లీగల్ ప్రక్రియ ద్వారా భారత్ ముందుకు వెళుతోందని మేము కూడా అదేపనిగా చెబుతున్నాం. హసీనాను మేమేమీ భారత్‌కు తీసుకురాలేదు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌గానీ, ఇండియన్ ఆర్మీగానీ ఆమెను భారత్‌కు తీసుకురాలేదు. ఆమెనే ప్రధాని హోదాలో ఇండియాకు వచ్చారు. నాడు బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా హసీనా మా దేశంలో ఉండేందుకు అంగీకరించాం. నాడు బంగ్లాదేశ్‌లో జరిగిన హింస మరే దేశంలోనూ జరగరాదు" అని త్రివేదీ అన్నారు.ఆ డిమాండ్‌తో భారత్, బంగ్లా సంబంధాలపై ప్రభావంహసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ అదేపనిగా చేస్తున్న డిమాండ్‌తో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు క్షీణించాయి. 2024 జులైలో బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. తర్వాత బంగ్లా ప్రభుత్వం కూలిపోయింది. దీంతో ఆగస్టు 5న హసీనా.. బంగ్లాను వదిలి భారత్‌కు వచ్చారు. తర్వాత మొహమ్మద్ యూనుస్ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి హసీనాను తమకు అప్పగించాలంటూ యూనుస్ ప్రభుత్వం అదేపనిగా భారత్‌కు విజ్ఞప్తి చేస్తోంది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.

# హనీట్రాప్.. పాకిస్తాన్‌కు రక్షణశాఖ సమాచారం అందజేత..?



**కోయంబత్తూరు:**హనీట్రాప్‌లో చిక్కుకుని.. భారత రక్షణ శాఖకు చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్తాన్‌కు అందజేసిన ఇండియన్ నేవీ అధికారిని పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన నేవీ అధికారి పేరు ప్రదీప్ ముఖర్జీ. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వాడు. విశాఖపట్నంలోని ఈస్టర్న్ నావల్ కమాండ్‌లో నావికుడిగా పని చేస్తున్నాడు.అతడు కోయంబత్తూరులోని ఐఎన్ఎస్ అగ్రానిలో ఒక కోర్సుకు సంబంధించి శిక్షణ తీసుకుంటుండగా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బెంగాల్‌కు చెందిన ప్రదీప్ 2014లో ఇండియన్ నేవీకి ఎంపికయ్యాడు. కొన్ని నెలలుగా అతడు హనీట్రాప్‌లో చిక్కుకున్నాడు. పాకిస్తాన్‌కు చెందిన ఒక మహిళతో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. ఆ మహిళ పాకిస్తాన్ రహస్య ఏజెంట్. ఆమెతో పరిచయం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా భారత నేవీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆమెకు చేరవేస్తూ వచ్చాడు. నౌకల కదలికలు, నౌకల వివరాలు, వాటి పనితీరు, కార్యనిర్వహణ వంటి అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాడు. ఏపీ పోలీసులకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ) నిఘా పెట్టింది. ఈ విభాగం తీవ్రవాదంతోపాటు సరిహద్దులో ఉగ్రవాదం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తుంది.

## అసోం రైఫిల్స్ దళాలపై ఉగ్రవాదుల కాల్పులు.. ఒకరు మృతి.. నలుగురికి గాయాలు



**అరుణాచల్ ప్రదేశ్ :**అరుణాచల్ ప్రదేశ్ లో దారుణం జరిగింది. భద్రతా దళాల్లో కీలక విభాగమైన అసోం రైఫిల్స్ బృదాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక జవాన్ మృతిచెందగా, మరో నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన అరుణాచల్ ప్రదేశ్, చంగ్లాంగ్ జిల్లాలో ఇండియా-మయన్మార్ సరిహద్దులో మంగళవారం జరిగింది.ఉదయం 6.30 గంటల సమయంలో 21 అసోం రైఫిల్స్ బృందానికి చెందిన జవాన్లు నాంపోంగ్ నల్లా ప్రాంతంలో సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇది ఇండియా-మయన్మార్ సరిహద్దు కావడంతో ఇక్కడ కంచె ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో తనిఖీ నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు ఉన్నట్లుండి అసోం సైనిక దళాలపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో హవిల్దార్ జంఖోకాయ్ కుకి (42) అనే జవాన్ మరణించాడు. మరో నలుగురు గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను చికిత్స కోసం వెంటనే ఆస్పత్రికి తరలించారు.ఘటన జరిగిన వెంటనే భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో భారీ స్థాయిలో మోహరించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఎన్ఎస్‌సీఎన్ (కే-వైఏ) అనే ఉగ్రవాద సంస్థ ఈ కాల్పులు జరిపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ఈ విషయంలో అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు ఈ కాల్పుల ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని స్థానిక పోలీసులు తెలిపారు.

# మోదీ రాజీనామా చేయాలి- సీఈసీని వెంటనే తొలగించాలి



**న్యూఢిల్లీ:** ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాలో మార్పులపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో మండిప ిడింది. ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర ఆరోప ణలు చేశారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై ప్రధానికి పూర్తి సమాచారం ఉందని, ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవా ల్సిన బాధ్యత ఆయనపై ఉందని అన్నారు. ప్రధాని పదవిలో కొనసాగేందుకు మోదీకి నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా, ఎస్ఐఆర్‌పై ప్రధానంగా చర్చించారు. మొత్తం 68 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.'సీఈసీని తొలగించాలి'ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సీఈసీకి ఇకపై నైతిక, సంస్థాగత అధికారం లేదని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని కూడా కోరింది. ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించారని కాంగ్రెస్ ఆరోపించింది. తొలగించినట్లు చెబుతున్న 13 కోట్ల 30 లక్షల మంది ఓటర్ల పేర్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కోరింది.'మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలు'ఎన్నికల సంఘం, ప్రధాని-హోంమంత్రి వ్యవస్థ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతోందని జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగడం లేదని అన్నారు. ఎన్నికలపై రాహుల్ గాంధీ గతంలో లేవనెత్తిన అంశాలు ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించు కున్నాయని చెప్పారు. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాహుల్ గాంధీ గతంలో పలు ప్రశ్నలు లేవనెత్తారని జైరాం రమేశ్ తెలిపారు. గత 18-19 నెలలుగా ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ ఆధారాలను ప్రజల ముందు ఉంచుతున్నారని చెప్పారు. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలపై గత పది నెలల్లో పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఓ మీడియా కథనం పేర్కొంది. ఈ అంశాన్ని కూడా కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ కార్యదర్శికి తమ అభిప్రాయాలను తెలియజేశారని కేసీ వేణుగోపాల్ అన్నారు. ఈ విషయం ప్రధాని దృష్టికి కూడా వెళ్లిందని చెప్పారు.ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై ప్రధానికి సమాచారం ఉన్నందున, ఈ విషయంలో ఆయన జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. జ్ఞానేశ్ కుమార్ చర్యలు ప్రధాని నరేంద్ర మోదీ సమ్మతి లేకుండా జరిగే అవకాశం లేదని ఆరోపించారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం తమ నిర్ణయాలన్నీ చట్టపరమైన ప్రక్రియ ప్రకారమే జరుగుతున్నాయని చెబుతోంది. ఒక సంస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో భిన్నాభిప్రా యాలు వ్యక్తం కావడం సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలకు చట్టపరమైన ఆధారం ఉందని పేర్కొంది.ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ ఇకపై దేశవ్యాప్తంగా ఉద్యమించాలని నిర్ణయించింది. పార్లమెంట్‌లో, కోర్టుల్లో, ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై బుధవారం కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సమావేశం కానున్నాయి. ఆ సమావేశంలో తదుపరి కార్యాచరణపై ఉమ్మడి నిర్ణయం తీసుకోనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది.

# తిరుమల బేడీ ఆంజనేయస్వామి కథ- శ్రీవారి ఎదురుగా హనుమంతుడికి తల్లి అంజనాదేవి ఎందుకు సంకెళ్లు వేసింది?



తిరుమల శ్రీవారి ఆలయానికి ఎదురుగా చేతులు జోడించిన భంగిమలో దర్శనమిచ్చే బేడి ఆంజనేయస్వామి! ఆంజనేయ స్వామికి బేడీలు తగిలించిన అంజనాదేవి. తనను ఆశ్రయించిన భక్తుల కష్టాలు తీర్చే బేడి ఆంజనేయ స్వామి!బేడీ ఆంజనేయస్వామి దేవాలయం ఎక్కడుంది?బేడీ ఆంజనేయస్వామి దేవాలయం తిరుమలలో శ్రీవారి సన్నిధికి తూర్పు మాడ వీధిలో మహద్వారానికి, అఖిలాండానికి ఎదురుగా ఉంటుంది. ఈ ఆలయంలో హనుమ వెంకటేశ్వర స్వామికి ఎదురుగా రెండు చేతులు అంజలి ఘటించి వేంకటేశ్వరస్వామి వారికి నమస్కరిస్తున్న భంగిమలో దర్శనమిస్తాడు. ఇక్కడే శ్రీరాముడు హనుమంతుని కలిసాడని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. తిరుమల యాత్రకు దర్శనానికి వెళ్లిన వారు బేడీ ఆంజనేయ స్వామిని దర్శించకుండా యాత్ర సంపూర్ణం కాదు. ఈ విశిష్టమైన ఆలయ విశేషాలు, స్థల పురాణం గురించి తెలుసు కుందాం.ఆలయ చరిత్రక్రీస్తు శకం 1841 ప్రాంతంలో దేవస్థానం అధికారులైన మహంతు వల్ల పూరీ జగన్నాథం నుంచి వచ్చిన సంప్రదాయమే ఈ బేడీ ఆంజనేయస్వామి అని తెలుస్తోంది. పూరీ నగరంలో కూడా ఇలాంటి బేడీ ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. ఆ క్షేత్రంలో ఈ ఆలయాన్ని దరియా మహావీర దేవాలయం అని పిలుస్తారు. అదే తరహాలో తిరుమలలో కూడా బేడీ ఆంజనేయ స్వామి ఆలయం కూడా వెలసి ఉంది. తిరుమలలోని ఆంజనేయస్వామి ఆలయం ముఖ మండపం, గర్భాలయం అని రెండు భాగాలుగా నిర్మించారు. బేడీ ఆంజనేయ స్వామి గర్భాలయంలో సుమారు 6 అడుగుల ఎత్తున్న ఆంజనేయస్వామి విగ్రహం ఉంటుంది. గర్భాలయంపై ఏక కలశ గోపురం కనిపిస్తుంది. గోపురానికి నాలుగు మూలల్లో సింహాలు చెక్కి ఉండడాన్ని చూడవచ్చు. ఆలయంలో భక్తులు ప్రదక్షిణాలు చేయడానికి ప్రదక్షిణ మండపం కూడా ఉంది.స్థల పురాణంబేడీ ఆంజనేయ స్వామి క్షేత్రం వెనక ఉన్న పౌరాణిక కథనం ప్రకారం హనుమంతుడు తన చిన్నతనంలో తన వాహనమైన ఒంటెను వెతకడానికి తిరుమల వదిలి పారిపోతుంటే ఆంజనేయుని తల్లి అంజనాదేవి హనుమ చేతులకు బేడీలు తగిలించిందట. హనుమంతుడు, తన ప్రియమైన తల్లి పట్ల ఉన్న అపారమైన గౌరవంతో, ఆమె తిరిగి వచ్చేవరకు తాను తప్పకుండా అక్కడే ఉంటానని చాలా విధేయతతో తల వూపి వాగ్దానం చేశాడు. ఆ తరువాత, హనుమంతుడిని అక్కడ ఒంటరిగా వదిలి, అంజనా దేవి తిరుమల కొండలను విడిచి హిమాలయాలకు వెళ్ళిపోయింది.బేడీ ఆంజనేయ స్వామి పేరు ఇలా వచ్చింది!ఆ తర్వాత, కొన్ని కారణాల వల్ల, అంజనా దేవ తిరుమల కొండలకు తిరిగి రాలేదు. ఆమె హిమాలయాల్లోని ఆకాశ గంగ సమీపంలో స్థిరపడింది. హనుమ తన తల్లి ఆజ్ఞను శిరసావహిస్తూ నేటికీ తిరుమల కొండలపై, తిరుమల ఆలయంలోని పవిత్ర మహాద్వారం ఎదురుగా ముకుళిత హస్తాలతో హిమాలయాల నుంచి వచ్చే తన తల్లి రాక కోసం ఎదురుచూస్తూ నిలబడి ఉన్నాడని స్థల పురాణం చెబుతుంది. అందుకనే ఈయనను బేడీ ఆంజనేయస్వామి అంటారు. ఇప్పటికి గర్భాలయంలో దర్శనమిచ్చే హనుమ విగ్రహం చేతులకు బేడీలు తగిలించి ఉండటాన్ని గమనించవచ్చు.భక్తుల కష్టాలు తీర్చే పవన సుతుడుబేడీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ వెలసి ఉన్న హనుమ భరించలేని కష్టాలతో తనను దర్శించడానికి వచ్చిన భక్తుల కష్టాలు తీర్చి వారికి ఉపశమనం కలిగిస్తాడని విశ్వాసం.ఆలయ విశేషాలుతన ప్రియ భక్తుడు తన ఆలయం ముందు ఒంటరిగా నిలబడి ఉండటాన్ని చూసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, హనుమాన్ తల్లి తిరిగి వచ్చే వరకు రోజూ అతనికి సకాలంలో అన్నపానాదులు అందించి, జాగ్రత్తగా చూసుకోమని తన ఆలయ అర్చకులను ఆదేశించారట! ఈ కారణంగానే ప్రతిరోజు మూడుపూటలా ఆనందనిలయంలో వేంకటేశ్వర స్వామికి నివేదన జరిగాక, బేడీ ఆంజనేయ స్వామికి నైవేద్యం సమర్పించడం సంప్రదాయం. ఈ నివేదన శ్రీవారి ఆలయం నుంచే వస్తుంది. ప్రతి ఆదివారం ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం జరుగుతుంది. ప్రతి మాసంలో వచ్చే పునర్వసు నక్షత్రం రోజున సీతారామలక్ష్మణులు ఊరేగుతూ ఇక్కడకు వస్తారు. సీతారామలక్ష్మణులకు ఇచ్చిన శేష హారతిని ఆంజనేయస్వామికి ఇస్తారు. శ్రీరాముని మెడలోని పుష్ప హారాన్ని బేడీ ఆంజనేయ స్వామికి సమర్పిస్తారు. ఇక చైత్ర, వైశాఖ మాసంలో హనుమజ్జయంతి రోజు విశేషంగా పూజలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, శనివారం స్వామివారికి ఆకు పూజలు, సింధూర పూజలు విశేషంగా జరుగుతాయి.మొక్కులు తీర్చుకునే పుణ్య ప్రదేశం

తిరుమల శ్రీవారికి కొబ్బరికాయ మొక్కులు మొక్కుకున్న భక్తులు బేడీ ఆంజనేయ స్వామి సన్నిధిలో ఉన్న అఖిలం వద్దనే కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటారు.తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లినప్పుడు మనం కూడా బేడి ఆంజనేయ స్వామిని దర్శించి తరిద్దాం.జై శ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# అక్టోబర్‌లో సందడి చేయనున్న స్మార్ట్‌ఫోన్లు- ఫోల్డబుల్ నుంచి బడ్జెట్ వరకు జాబితా ఇదే!



గత సెప్టెంబర్‌లో భారత మార్కెట్‌లోకి పలు ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు ప్రవేశించగా, అక్టోబర్‌లో మరిన్ని విడుదలకు సిద్ధమవుతున్నాయి. పండుగ సీజన్ సమీపిస్తున్న వేళ ఎబ్రాండ్ల నుంచి రానున్న కొత్త ఫోన్లు, వాటికి సంబంధించి ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారంపై ఇప్పుడు ఓ లుక్కేద్దాం.1. ఒప్పో ఫీ35 సిరీస్:(లాంఛ్ తేదీ: అక్టోబర్ 5ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ ఒప్పో తన "ఫీ35" సిరీస్‌ను భారతీయ మార్కెట్‌లో అక్టోబర్ 5న మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. ఈ కొత్త సిరీస్‌లోని ఫోన్‌లు సెల్ఫీ ఫొటోగ్రఫీ, వీడియో రికార్డింగ్ సామర్థ్యాలు, అత్యుత్తమ నిర్మాణ నాణ్యత (ఎబఅశ్రీన నఋశ్రీ‌ఈఎ)పై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు సంకేతాలు ఉన్నాయి. ఈ లైనప్‌లో ఒప్పో "ఫీ35", "ఫీ35 ప్రో" మోడళ్లు రానున్నట్లు తెలుస్తోంది.ఈ అప్?కమి ంగ్ "ఫీ35" సిరీస్, ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న "ఫీ33" సిరీస్‌కు తదుపరి వెర్షన్‌గా రానుంది. భారీ బ్యాటరీ, అల్ట్రా-వైడ్ సెల్ఫీ కెమెరా ఈ సిరీస్ ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. ఒప్పో "ఫీ35 ప్రో"లో 6.78-అంగుళాల 1.5ఖ గూూూ గూూజుణ డిస్‌ప్లే, 120ఎఓ రిఫ్రెష్ రేట్, స్నాప్?డ్రాగన్ 4 జెన్ 5 ప్రాసెసర్, 10,000పొూష్త్ర బ్యాటరీ వంటి ఫీచర్లు ఉండే అవకాశం ఉందిఈ సిరీస్‌లోని ఫోన్‌ల ధరల వివరాలు కూడా ఇటీవల వెలుగులోకి వచ్చాయి. టిప్‌స్టర్ సంజు చౌదరి అందించిన సమాచారం ప్రకారం, ఒప్పో ఫీ35 ప్రో 8+దీ =ూవీ ం 128+దీ స్టోరేజ్ వేరియంట్ బాక్స్ వీ=ూ రూ. 79,999గా ఉంది. అయితే, దీని అసలు అమ్మకపు ధర రూ. 44,000 నుంచి రూ. 50,000 మధ్య ఉంటుందని అంచనా.ఇక స్టాండర్డ్ ఒప్పో ఫీ35 మోడల్ 8+దీ ం 128+దీ స్టోరేజ్ వేరియంట్ బాక్స్ వీ=ూ రూ. 67,999గా ఉంది. అలాగే, 6+దీ ం 128+దీ వేరియంట్ అమ్మకపు ధర రూ. 37,999గా ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ ధరలు కేవలం అంచనా మాత్రమేనని, అసలు ధరలు అధికారిక లాంఛ్? సమయంలోనే వెల్లడవుతాయని గమనించాలి.2. వివో ఎ80:(విడుదల తేదీ: అక్టోబర్ 6)చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వివో తన పాపులర్ 'ఎ' సిరీస్‌లో సరికొత్తగా "వివో ఎ80" స్మార్ట్?ఫోన్?ను భారత్‌తో సహా గ్లోబల్ మార్కెట్లో విడుదల చంటుందని అంచనా.ఇక స్టాండర్డ్ ఒప్పో ఫీ35 మోడల్ 8+దీ ం 128+దీ స్టోరేజ్ వేరియంట్ బాక్స్ వీ=ూ రూ. 67,999గా ఉంది. అలాగే, 6+దీ ం 128+దీ వేరియంట్ అమ్మకపు ధర ాసేందుకు సిద్ధమవుతోంది. ఇది అక్టోబర్ 6న దేశంలో లాంఛ్ కానుంది. వివో "ఎ70"కి తదుపరి వెర్షన్‌గా "ఎ80" రాబోతోంది. ఈ ఫోన్ డిజైన్, కెమెరా, డిస్‌ప్లే, బ్యాటరీ వివరాలను కంపెనీ ఇప్పటికే వెల్లడించింది. వినియోగదారులు ఇందులో అద్భుతమైన

# పెళ్లి, పుట్టిన రోజు వేడుకల్లో 'స్నో స్ప్రే' వాడుతున్నారా? - ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!



పుట్టిన రోజు, పండగైనా, పెళ్లి వేడుకైనా, నవరాత్రి ఉత్సవమైనా స్నో స్ప్రే వినియోగం బాగా పెరిగింది. పరిమితి దాటి ఇతరులను ఇబ్బంది పెట్టేలా వాడుతున్నారు. సందడి కోసం సరదాగా మొదలైన ఈ అలవాటు వెనక కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి.స్నో స్ప్రే సరదాగా గాల్లోకి చల్లటం వల్ల చూడ్డానికి సరదాగా ఉంటుంది. కానీ, ఈ మధ్య యువత పార్టీల వేళ నేరుగా ముఖంపై కొడుతున్నారు. ఎదుటివారు ఇబ్బంది పడుతున్నా వదలకుండా చల్లుతున్నారు. దీంతో నురగ కళ్లు, ముక్కు, నోటిలోకి వెళుతోంది. ఎదుటి వారి శరీరం, దుస్తులు, తల నిండిపోయేలా కెమికల్స్?తో కూడిన నురగను విచక్షణారహితంగా స్ప్రే చేస్తున్నారు. కేక్ కటింగ్ సమయంలో, వివాహంలో దీన్ని స్ప్రే చేస్తూ రీల్స్, వీడియోలు తీస్తున్నారు.స్నో స్ప్రే తయారీలో ఏరోసోల్, బ్యూటేన్, ప్రొపేన్ వంటి మండే స్వభావం గల రసాయనాలు ఉపయోగిస్తారు. వెలుగుతున్న కొవ్వొత్తులు, దీపాలు, బాణసంచా దగ్గర దీన్ని కొట్టినప్పుడు క్షణాల్లో మంటలు అంటుకుంటాయి.స్ప్రేలో ఉండే రసాయనాలు కంటికి తగిలితే విపరీతమైన మంట, ఎర్రబడటం, కంటి రెటీనా దెబ్బతినటం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రత ఎక్కువైతే కంటిచూపునకే ప్రమాదం కలుగుతుంది.

నురగలోని రసాయనాల ఘాటు వాసన, చిన్న చిన్న రేణువులు ఊపిరితిత్తుల్లోకి వెళితే అస్తమా, అలర్జీ ఉన్నవారికి శ్వాస తీసుకోవటంలో సమస్య విపరీతమైన దగ్గు వస్తుంది. చిన్నారులు ఉన్న చోట ఇది మరింత ప్రమాదకరం.

చర్మంపై నురగ నేరుగా పడటం వల్ల అనేక అలర్జీలు, దురద, దద్దుర్లు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యలు వస్తాయి. సున్నితమైన చర్మం గల పిల్లలకు బొబ్బలు వచ్చే అవకాశం ఉంది. ఇందులోని కెమికల్స్ పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా ఇళ్లల్లో, ఫంక్షన్ హాళ్లలో గోడలు, ఫర్నిచర్ పాడవడానికి కారణమవుతాయి.వృద్ధాప్యంలో తగ్గుతున్న శారీరక బలం! - "ప్రొటీన్ లోపమే" అసలు కారణమా?కళ్లలో స్ప్రే నేరుగా పడినప్పుడ వెంటనే శుభ్రం చేయాలి. లేదా రెటీనా దెబ్బతింటుంది. మూసి ఉన్న గదుల్లో దీన్ని స్ప్రే చేస్తే ఆ వాసన పీల్చటం వల్ల తలనొప్పి, మైకం, వికారం, వాంతులు వస్తాయి. గుండె వేగం కూడా మారుతుంది. ఎక్కువ సమయం కడగకుండా నురగ చర్మంపై ఉంటే అనేక చర్మ వ్యాధులు వస్తాయి. వేడుకల్లో స్ప్రేలు దూరంగా ఉంచాలి. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సంబరాలు చేసుకోవాలి. - ఎం. శ్రీనివాసరావు, జనరల్ ఫిజీషియన్రప్రత్యామ్నాయాలు బోలెడు :స్నో స్ప్రేలకు బదులుగా సురక్షితమైన పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. రసాయనాలు, మంటలు అంటుకునే ప్రమాదం లేని రంగురంగుల కాగితం ముక్కలు గాల్లోకి ఎగిరేలా చేసే ప్రెజర్ పాపర్లు చాలా సురక్షితం. పైగా వేడుకకు రంగుల శోభను తీసుకొస్తాయి.గులాబీ రేకులు, చామంతి, మల్లెపూలు వంటి సహజమైన పూల రేకులను చల్లటం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావు. చూడడానికి సంప్రదాయబద్ధంగా ఉంటుంది.పిల్లల పుట్టిన రోజు వేడుకలను, ఇతర వేడుకలకు సోప్ బబుల్స్ మిషన్లు, గన్?లు వాడవచ్చు. వాటి ద్వారా వచ్చే బుడగలు చూడడానికి చాలా బాగుంటాయి. ఫొటోల్లో కూడా అందంగా కనిపిస్తాయి.

చీకటి పడిన తర్వాత లేదా తక్కువ లైటింగ్?లో చేసే వేడుకలను ఎల్?ఈడీ స్టిక్స్, గ్లోస్టిక్స్ ఉపయోగించవచ్చు. వీటి వల్ల ఎలాంటి పొగా

# భయాన్ని తొలగించే యమాదిత్యుని ఆలయం- ఎక్కడుందో తెలుసా?





కాశీలో వెలసిన ద్వాదశ ఆదిత్యులు! కాశీలో సూర్యుని ఆరాధించి యమాదిత్యునిగా వెలసిన యమధర్మరాజు! యమ భీతి, మృత్యు భయం తొలగించే యమాదిత్యుని ఆరాధన! కాశీ ఖండంలో కనిపించే యమాదిత్యుని ప్రస్తావన!

**ఆరోగ్య ప్రదాత**

ఆరోగ్య ప్రదాత, ప్రత్యక్ష భగవానుడైన సూర్య నారాయణ మూర్తిని ఆరాధిస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం, జ్ఞానం, సకల విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. మన దేశంలో సూర్య భగవానునికి ప్రత్యేకంగా ఎన్నో ఆలయాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా కొన్ని ఆలయాలను తప్పకుండా దర్శించి తీరాలి.

**ముక్తి క్షేత్రం వారణాశి**

ఇక ప్రముఖ తీర్థ క్షేత్రం కాశీ పట్టణం హిందువులకు అత్యంత పవిత్రమైన పుణ్య క్షేత్రం. కాశీలో మరణిస్తే చాలు మోక్షం లభిస్తుందని విశ్వాసం. కాశీలో మరణించడం కోసమే అక్కడ ఎందరో స్థిరనివాసం ఏర్పరుచుకుని జీవిస్తుంటారు. అలాంటి పవిత్ర కాశీ పట్టణంలో ఎన్నో ఆలయాలు, మరెన్నో పుణ్యస్నాన ఘట్టాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆరోగ్య ప్రదాత అయినా సూర్యునికి వారణాసిలో వెలసిన ఓ మహత్తరమైన సూర్యుని ఆలయం గురించి తెలుసుకుందాం.

**ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్!**

'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అని శాస్త్ర వచనం. ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడు. కాశీ క్షేత్రం దేవాలయాల నిలయం. కాశీ క్షేత్రంలో సూర్యభగవానునికి ద్వాదశ ఆలయాలు కలవు. ఈ ఆలయాల్లో యమాదిత్యుని ఆలయం కూడా ఒకటి.

**కాశీలో యమాదిత్యుని ఆలయం**

కాశీలోని ద్వాదశ ఆదిత్య క్షేత్రాల దర్శనంలో భాగంగా యమాదిత్యుని ఆలయ సందర్శన అత్యంత పుణ్యప్రదమైనదిగా చెబుతారు. కవిసార్వభౌమ శ్రీనాథుడు రచించిన కాశీ ఖండం గ్రంథంలో కాశీలోని ఈ యమాదిత్యుని ఆలయ విశేషాలు వివరించి ఉన్నాయి.

**ఆలయ విశేషాలు**

శ్రీనాథుడు రచించిన కాశీ ఖండంలో యమాదిత్యుని ఆలయ విశేషాల గురించిన ప్రస్తావన ఉంది. కాశీలోని సింధియా ఘాట్ సమీపంలో వెలసిన సంకట దేవి ఆలయానికి చేరువలో యమాదిత్యుడు కొలువై ఉన్నాడు. ఇక్కడ యమధర్మరాజు సూర్యుని ప్రతిష్ఠించి ఆరాధించినట్లుగా స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

సూర్యుని పుత్రుడైన యమధర్మరాజు ఒకసారి తన భటులను పిలిచి, శ్రీమహావిష్ణువును అనునిత్యం ఆరాధించే మహా భక్తుల జోలికి వెళ్లొద్దని చెప్పాడట. యమధర్మరాజు మాటలు విస్మరించిన యమ భటులు సూర్యభగవానుడి భక్తుడైన సత్రాజిత్తు దగ్గరికి వెళ్లి, సూర్యుని ఆగ్రహానికి గురవుతారు. జరిగిన విషయం తెలుసుకున్న యమధర్మరాజు, తన భటుల అపరాధాన్ని మన్నించమని సూర్యభగవానుడిని కోరుతూ, జరిగిన పొరపాటుకు ప్రాయశ్చిత్తంగా సూర్యభగవానుని మూర్తిని కాశీ క్షేత్రంలో ప్రతిష్ఠిస్తాడు.

**సూర్యనారాయణుని సేవించిన యమధర్మరాజు**

కాశీలో యమధర్మరాజు సూర్యుని సేవిస్తూ ఆయన అనుగ్రహానికి పాత్రుడవుతాడు. యమధర్మరాజు ప్రతిష్ఠించిన ఆదిత్యుడు కాబట్టి ఇక్కడి సూర్యభగవానుడు యమాదిత్యుడుగా పూజలు అందుకుంటున్నాడు.

**యమేశ్వర స్వామి**

అలాగే యమధర్మరాజు తన తండ్రి ఆనతి మేరకు శ్రీ విశ్వేశ్వరుని దర్శనం కొరకు గంగా తీరాన తపస్సు చేసి విశ్వనాథుని దర్శన భాగ్యం పొందాడు. ఇక్కడ యముడు ప్రతిష్ఠించిన శివలి ంగాన్ని యమేశ్వర స్వామి అంటారు. కాశీలో శ్రీ యమేశ్వర స్వామిని, యమాదిత్యుని దర్శిస్తే శాశ్వత స్వర్గ ప్రాప్తి, మోక్షం ఏకకాలంలో లభిస్తాయని విశ్వాసం.

**యమబాధలు దూరం**

కాశీ యాత్రకు వెళ్లినవారు విశ్వనాథుని దర్శనం తరువాత యమాదిత్యుని దర్శిస్తే ం యమ బాధలు అనుభవించవలసి అవసరం ఉండదని, శాశ్వత స్వర్గ ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం.

**ఏ రోజు దర్శించాలి?**

కాశీలో యమాదిత్యుని దర్శించడానికి ఒక నియమం ఉంది. మంగళవారం, చతుర్దశి కలిసి వచ్చిన రోజున పవిత్ర గంగానదిలో పుణ్య స్నానం చేసి యమాదిత్యుని దర్శిస్తే అనారోగ్య సమస్యలు, అపమృత్యు భయాలు దూరమవుతాయని, సకల పాపాలు నశిస్తాయని విశ్వాసం. ఈసారి కాశీ యాత్రకు వెళ్లినప్పుడు మనం కూడా యమాదిత్యుని దర్శించి తరిద్దాం. ఓం శ్రీ ఆదిత్యాయ నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## పిజిఆర్ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, అక్టోబర్, 4 :** పిజిఆర్ఎస్ ద్వారా అందిన సేవలపై ప్రజల అభిప్రాయాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కోరారు. ప్రజలకు మరింత పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగా పిజిఆర్ ఎస్ ద్వారా అందించే సేవలపై ప్రజలను అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా కోరుతున్నదన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. పి.జి.ఆర్.ఎస్ సేవలు పొందిన ప్రజలు తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ.ఆర్ కోడ్ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని, సంతృప్తి స్థాయిని తెలియజేయవచ్చున్నారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ చేరుతుందన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. క్యూ.ఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

## భారతీయ జనతా పార్టీ సమావేశం



**కామవరపుకోట, అక్టోబర్ 4 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న "మోదీ సేవా సంకల్ప అభియాన్" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కామవరపుకోట మండలంలో హెల్త్ క్యాంపులు, అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు, త్వరలోనే చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఆర్ ఆర్ లక్ష్మీ సూర్య నారాయణ రాజు అధ్యక్షతన ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. బిజెపి కార్యకర్తలందరూ అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాలన్నీ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీ నుండి వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ అభ్యర్థులుగా నిలబడే విధంగా కృషి చేయాలనీ కార్యకర్తలను కోరారు. భారతీయ జనతా పార్టీ స్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, భారత్ మాత, దీన్ దయాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, ఒంటెద్దు యేసు వరప్రసాద్, కాకి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఐక్యతకు కృషి చేస్తా శీమకుర్తి శ్రీనివాస్ రావు



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 4 :** ఏలూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన శీమకుర్తి శ్రీనివాస్ రావును వాసవి క్లబ్ ఉప్పలమెట్ట కపుల్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పూర్వ అధ్యక్షులు ఇమ్మడి బాలభాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, జిల్లాలో ఆర్యవైశ్యుల ఐక్యతకు కృషి చేస్తానని శీమకుర్తి శ్రీనివాస్ రావు తెలిపారు. ఉప్పలమెట్ట వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ ఓలేటి కృష్ణ కుమార్, అధ్యక్షులు కొనకళ్ళ సత్యనారాయణ, నాగవరపు పుల్లారావు, బుర్లగడ్డ సత్యనారాయణ, బొమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణపై కమిషన్ సభ్యురాలి పర్యటన

- 06, 07 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలో పలు సంస్థల తనిఖీ



**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అక్టోబర్ 04,2026:** రాష్ట్ర బాలల హక్కుల దపరిరక్షణ కమిషన్ సభ్య రాలు శ్రీమతి కె.జి. పద్మలత అక్టోబర్ 06,07 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించనున్నా రు.జిల్లాలో బాలల హక్కుల చట్టాల అమలు, సంక్షేమ పథకాల తీరును పరిశీలించేందుకు ఆమె ఈ పర్యటన చేపట్టనున్నట్లు జిల్లా మహి ళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికా రిణి శ్రీమతి షేక్ రుక్సానా సుల్తానా బేగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 06న అంగన్వాడీ కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలు, స్పానింగ్ సెంటర్లు మరియు ప్రభు త్వ ప్రైవేట్ పాఠశాలను కమిషన్ సభ్యురాలు సందర్శించి పరిశీలిస్తారు. అనంతరం ప్రభుత్వ బాలుర వసతి గృహాలను తనిఖీ చేస్తారు. అక్టోబర్ 07న సంరక్షణ కేంద్రాల సిబ్బందితో బాలల హక్కులు, అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమలపై సమీక్షా నిర్వహిస్తారు. తరువాత కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శిస్తారు. అక్కడ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు.కమిషన్ సభ్య రాలి పర్యటనలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లాయంత్రాంగం సంబంధిత అధికారులను ఆదేశించింది. కేటాయించిన విధుల పట్ల అధి కారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులచే వారాంతపు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు

ట్రాఫిక్ అడ్మిన్,జి. నరేందర్

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వారాంతంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు, దీని ఫలితంగా 119 మంది నిందితులను పట్టుకున్నారు. వాహనాల వారీగా నమోదైన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి:ద్విచక్ర వాహనాలు: 101త్రిచక్ర వాహనాలు: 04నాలుగు చక్రాల వాహనాలు 14 భారీ వాహనాలు: నిందితులను వారి రక్తంలో మద్యం స్థాయిల ఆధారంగా ఇలా వర్గీకరించారు:88 మంది నిందితులలో స్థాయిలు 36 /100 నుండి 200 /100 మధ్య ఉన్నాయి22 మంది నిందితులలో స్థాయిలు 201 /100నుండి 300 /100 మధ్య ఉన్నాయి 09 మంది నిందితులలో స్థాయిలు 301 /100 నుండి 550 /100 మధ్య ఉన్నాయినిందితులందరినీ గౌరవనీయు లైన న్యాయస్థానం ముందు హాజరుపరుస్తారు.మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు మరోసారి స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, వారిపై 'భారతీయ న్యాయ సంహిత, 2023'లోని సెక్షన్ 105 (హత్యగా పరిగణించబడని నరహత్య కింద కేసులు నమోదు చేస్తారు. ఈ సెక్షన్ కింద గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుంది.గత వారంలో (28.09.2026 నుండి 03.10.2026 వరకు) న్యాయస్థానాలలో మొత్తం 115 'డ్రంక్ అండ్ డ్రైవ్' కేసులు పరిష్కరించబడ్డాయి, వీటిలో: (06) మందికి జరిమానా జైలు శిక్ష పడింది,(00) మందికి జరిమానా సామాజిక సేవ విధించబడింది,(109) మందికి కేవలం జరిమానా మాత్రమే విధించబడింది.

## పులి మాటువేసింది నెమలి జింకను కాపాడింది ఈ వీడియో చూడండి



ప్రకృతిలో వన్యప్రాణులు మనుగడ సాధించాలంటే తమ శుత్రువుల కదలికలను గమనించుకుంటూ జీవన పోరాటం సాగించాల్సిందే. ప్రత్యేకించి వన్యమృగాలు తమ ఆకలి తీర్చుకునేందుకు మాటు వేసి ఇతర జీవులను చంపుతుంటాయి. ఈ క్రమంలో వన్యమృగాలకు బలికాకుండా ఇతర జంతువులు అప్రమత్తంగా ఉంటాయి.. అలాంటి వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.పులి తన చాకచక్యంతో జింకను చంపి తినాలనుకుంది. అయితే ప్రాణాలు దక్కాలని రాసి పెట్టి ఉంటే ఏ రూపంలోనైనా మృత్యువు నుంచి తప్పించుకునే మార్గం దొరుకుతుంది. ఈ జింకకు కూడా అలానే రాసి పెట్టిఉన్నట్టుంది..ఆ జింకకు ఇంకా భూమి మీద నూకలు బాకి ఉన్నాయి. అనుకోని అతిథి ఆ జింక ప్రాణాలు కాపాడింది. ఇంతకీ ఎవరా గెస్ట్ అనుకుంటున్నారా..? నెమలి. జింక నీళ్లు తాగేందుకు ఓ కొలను దగ్గరకు వచ్చింది. ఈ క్రమంలో జింకను చూసిన పులి సైలెంట్గా చెట్టు చాటున మాటువేసి జింకను అదిమిపట్టేందుకు వేచి చూస్తోంది. క్షణాల్లోనే జింకపై దాడి చేయాలనుకునేలోపే నెమలి అరుపులు వినిపించాయి. ఆ అరుపులు విన్న జింక వెనుకాల ఏదో ప్రమాదం పొంచి ఉందని గ్రహించి చెంగుచెంగున పరుగులు పెట్టింది. ఇంతలోనే పులి కూడా దాన్ని వెంబడించి పట్టుకోవాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. జింక తుర్రున పోదాల్లోకి వెళ్లిపోయి తన ప్రాణాలు కాపాడుకుంది. నెమలి జింక ప్రాణాలు కాపాడిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

## ఖరీదైన పట్టుచీరలు చోరీ మీడియాలో వార్తలు భయపడి వెనక్కి పంపిన దొంగలు



తమిళనాడులో ఓ వింత చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పట్టుచీరల దుకాణం లో దొంగలు ఖరీదైన చీరలు అపహరించారు. ఈ చోరీకి సంబంధించి మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దాంతో భయపడిపోయిన దొంగలు చోరీ చేసిన చీరలు అన్నింటిని కొరియర్ లో దుకాణం యజమానికి తిరిగి పంపారు. ఈ విషయాన్ని దుకాణం యజమానికి పోలీసులకు తెలియజేయడంతో.. పార్సిల్ పంపిన అడ్రస్ ఆధారంగా దొంగలను గుర్తించే పనిలోపడ్డారు. ఈ అనూహ్య ఘటన తిరువణ్ణామలై జిల్లాలోని ఆరణి సమీపంలో ఉన్న సెవూరు గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. సెవూరులోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయ వీధిలో కుమార్ అనే వ్యాపారి పట్టుచీరల దుకాణం నడుపుతున్నాడు. కొన్ని రోజుల క్రితం తెలంగాణ రిజిస్ట్రేషన్ నంబర్ ఉన్న ఓ లగ్జరీ కారులో నలుగురు మహిళలతో సహా ఆరుగురు వ్యక్తులు ఆయన దుకాణానికి వెళ్లారు. అక్కడ ఖరీదైన చీరలను పరిశీలించిన దొంగలు.. కొన్ని తక్కువ ధరవి కొనుగోలు చేసి వెళ్లిపోయారు. రెండు రోజుల తర్వాత షాపులో ఖరీదైన చీరలు కనిపించకపోవడంతో కుమార్ అనుమానంతో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.కస్టమర్లలా వచ్చి ఖరీదైన చీలను పరిశీలించి, తక్కువ ధర చీరలను కొనుక్కుని వెళ్లిన దొంగలే ఆ కనిపించకుండా పోయిన చీరలను దొంగిలించినట్లు సీసీ ఫుటేజీ ద్వారా స్పష్టమైంది. వెంటనే కుమార్ ఆరణి తాలుకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ చోరీ ఘటనపై స్థానిక వార్తాపత్రికలు, టీవీ ఛానళ్లలో కథనాలు ప్రసారమయ్యాయి. ఇది జరిగిన కొద్ది రోజులకే చోరీకి గురైన 32 పట్టుచీరలు ఓ కొరియర్ పార్శిల్లో కుమార్ చిరునామాకు వచ్చాయి. ఆశ్చర్యపోయిన ఆయన పోలీసులకు సమాచారం అందించారు. ప్రస్తుతం పోలీసులు ఆ పార్శిల్ ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తూ నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు

## దశదినకర్మలకు బీఆర్ఎస్ పార్టీ బియ్యం వితరణ



**కారేపల్లి, అక్టోబర్ 4:** ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుకొచ్చారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన మూడ్ లక్ష్మా దశదినకర్మల సందర్భంగా ఆదివారం పార్టీ గ్రామ, మండల కమిటీల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబానికి అవసరమైన సమయంలో చేయూత అందించాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. గ్రామంలో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, అవసరమైన సందర్భాల్లో తమవంతు సహాయ సహకారాలు అందించడం సామాజిక బాధ్యతలో భాగమన్నారు. దశదినకర్మల నిర్వహణకు బియ్యం అందించడం ద్వారా కుటుంబానికి కొంతమేర అండగా నిలిచామని తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం కల్పించారు. పార్టీ నాయకులు సహాయం అందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, 8వ వార్డు సభ్యుడు పాయం మునేందర్, బర్మావత్ కోటి, బర్మావత్ వీరన్న, బర్మావత్ వంశీ, రవి, మాజీ వార్డు సభ్యుడు లాలు, మోతిలాల్, రమేశ్, మురళి, బిక్కు, శ్రీకాంత్, దేవా, భాను తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గొంతులో బిస్కెట్ ఇరుక్కొని ఏడాదిన్నర చిన్నారి మృతి మహబూబ్‌నగర్‌లో తీవ్ర విషాదం



మహబూబ్నగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బిస్కెట్ తింటుండగా గొంతులో ఇరుక్కొని ఏడాది వయసున్న బాబు మృతిచెందాడు.వివరాల్లోకి వెళ్తే.. మూసాపేట మండలం సుర్తి తండాకు చెందిన మూడవత్ శ్రీను, మౌనిక దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం రాత్రి పిల్లలు ఇంటి ముందు ఆడుకుంటుండగా.. తల్లి మౌనిక వారికి బిస్కెట్లు ఇచ్చి వంట చేసేందుకు ఇంట్లోకి వెళ్లింది. ఆ సమయంలో ఏడాది వయసున్న పిల్లాడు బిస్కెట్ తింటుండగా అది అనుకోకుండా గొంతులో ఇరుక్కుంది.గొంతులో బిస్కెట్ అడ్డుపడటంతో చిన్నారి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిపడి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆటోలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఏడాది వయసులోనే బిడ్డను కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

## మెడికవర్ ఆస్పత్రిలో వరుస మరణాల కలకలం రెండు రోజుల్లో 15 మంది మృత్యువాత




సికింద్రాబాద్లోని మెడికవర్ ఆస్పత్రిలో వరుస మరణాలు కలకలం రేపుతున్నాయి. ఒక్క సెప్టెంబర్ 22న ఏడుగురు రోగులు మృతిచెందారని, రెండు రోజుల వ్యవధిలో మొత్తం 15 మంది ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

సెప్టెంబర్ 22న మెడికవర్ ఆస్పత్రిలో అక్తా తునిసా, జి. అరుణదేవి, చంద్రకళ, దుంపాల మాణిక్యమ్మ, కృష్ణ జంగయ్య, జి.మేరీ ఫాతిమా, అల్లాచెరువు వెంకటగిరి ప్రసాద్ అనే ఏడుగురు రోగులు మృతిచెందినట్లు సమాచా రం.ఠాగూర్ సినిమా తరహాలో భారీగా వసూళ్లు ఠాగూర్ సినిమా తరహాలో అక్తా తునిసా అనే రోగికి సెప్టెంబర్ 21న బ్రెయిన్ డెడ్ అయిన ప్పటికీ.. చికిత్స పేరుతో ఆమె కుటుంబం నుంచి రూ.10 లక్షలు వసూలు చేశారని ఆరోప ణలు ఉన్నాయి. అనంతరం ఆమె మృతిచెంది నట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారని పేర్కొంటు న్నారు. చికిత్సకు తొలుత రూ.10 లక్షల ప్యాకే జీ మాట్లాడుకుని..

ఆ తర్వాత రూ.30 లక్షలు చెల్లిస్తేనే డిశ్చార్జ్ చేస్తామని చెప్పినట్లు మరికొం దరు ఆరోపిస్తున్నారు.రెండు రోజుల వ్యవధిలో మొత్తం 15 మంది ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల నుంచి భారీగా ఈ వ్యవహారంపై రోగుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చినవారి నుంచి భారీ గా నగదు వసూలు చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. వరుస మరణాలు, చికిత్సకు సంబంధించిన వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు

## 'ప్రివిలేజ్ ఫీజు' పేరుతో కొత్త దోపిడీకి కాంగ్రెస్ స్కెచ్ రేపటి నుంచి బార్లు బంద్



**హైదరాబాద్, అక్టోబర్ 3 :** రాష్ట్రంలోని బార్ అండ్ రెస్టారెంట్ల నుంచి భారీ గా డబ్బులు దండుకునే కాం గ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని రచించింది. 'ప్రివిలేజ్ సెస్' పేరిట ఏటా ఒక్కో బార్ యజమాని నుంచి అడ్డగోలుగా 8 నుంచి 20 శాతం (సుమారు రూ.30 లక్షలు) వరకు అదనంగా వసూలు చేసేందుకు స్కెచ్ వేసింది. దీనిపై తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నది. సర్కార్ తీరును నిరసిస్తూ సోమవారం (5వ తేదీ) నుంచి బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయనున్నట్టు ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1,200లకుపైగా బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ కానున్నాయి.ఇప్పటికే తీవ్ర నష్టాల్లో ఉంటే మళ్లీ ఫీజులా?వైన్స్లకు పర్మిట్ రూములు, బెల్ట్ షాపులతో ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇది చాలదన్నట్టు ప్రభుత్వం కొత్త బార్లకు అనుమతులు ఇచిందని బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ దామోదర్గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్సు ఫీజు రూపేణా ఏటా ప్రభుత్వానికి రూ.33 లక్షల నుంచి రూ.56 లక్షల వరకు చెల్లిస్తున్నామని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చే 'ప్రివిలేజ్ ఫీజు'తో తమపై అదనంగా రూ.30 లక్షల భారం పడుతుందని వాపోయారు. గతంలో ఎప్పుడూ లేని ఇలాంటి ఫీజులను ఇప్పుడే ఎందుకు వసూలు చేయబోతున్నారని, ఇలాగైతే తమ బిజినెస్ ఎలా నడవాలని ప్రశ్నిస్తున్నారు. ప్రివిలేజ్ ఫీజును రద్దు చేయాలన్న డి మాండ్తో సోమవారం ఉదయం అబ్కారీ భవన్ను ముట్టడించి, ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు.

## పంచాయతీకి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలే చివరికి హెచ్ఎం ఏం చేశారంటే



**చంద్రుగొండ, అక్టోబర్ 3 :** భద్రాద్రి జిల్లాలోని ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. చెత్తాచెదారం కూడా పేరుకుపోవడంతో అపరిశుభ్రత నెలకొన్నది. దోమలు, పాములు, తేళ్లు వస్తున్నాయని.. పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించాలని ప్రధానోపాధ్యాయుడు పంచాయతీ అధికారులు, సిబ్బందికి పలుమార్లు తెలిపినా పట్టించుకోలేదు. దీంతో పాఠశాల హెచ్ఎం స్వయంగా రంగంలోకి దిగి ఆవరణను శుభ్రం చేశారు.వివరాలు ఇలా.. ఇటీవల కురిసిన వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ అంబేద్కర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. చెత్తను తొలగించాలని పాఠశాల హెచ్ఎం ఎన్ వెంకటేశ్వరరావు పంచాయతీ అధికారులు, సిబ్బందికి పలుమార్లు తెలిపినా పట్టించుకోలేదు.

# విశ్వ విజేతలను కలవడం గర్వంగా ఉంది

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

- అంధ మహిళా క్రికెటర్ల జీవితాలు ఆదర్శం
- గురుదేవ ట్రస్ట్ సేవలు అమూల్యం
- హిందుస్థాన్ షిప్ యార్డ్ భాగస్వామ్యం అద్భుతం




**విజయనగరం, అక్టోబర్ 4 :** దేశ క్రికెట్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడే విధంగా 2025 విశ్వ విజేతలుగా నిలిచిన అంధుల మహిళా క్రికెటర్లను కలవటం చాలా గర్వంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం విజయనగరం జిల్లా కొత్తవలస మండలం మంగళ పాలెం గురుదేవ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన 2025 అంధుల మహిళా క్రికెటర్లను ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ పరిచయం చేసుకుని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే అంగవైకల్యం అడ్డు కాదని ప్రపంచానికి చాటి చెప్పిన అంధుల మహిళా క్రికెటర్లను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారతదేశంలోని 12 రాష్ట్రాల నుండి ఎంపిక కాబడిన ఇండియన్ అంధుల మహిళ క్రికెట్ సభ్యుల ఒక్కొక్కరి జీవిత గాధలు తెలుసుకుంటే వారి నుంచి స్ఫూర్తి పొంది ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జట్టులో తెలుగు రాష్ట్రాలకు చెందిన కెప్టెన్ దీపిక, కరుణ కుమారి ఉండటం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. అలాగే మన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంట్లమామిడి గ్రామానికి చెందిన ఉత్తరాంధ్ర ప్రాంత బిడ్డ కరుణకు మారి కావటం, ఫైనల్ లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టు విజయానికి కీలకంగా నిలవటం మరింత గర్వకారణంగా ఉందని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు.

ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఉరిమే ఉత్సాహంతో మరింతగా క్రీడల్లో రాణించాలని, ఆంధ్రప్రదేశ్లో క్రీడాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే గురుదేవా ట్రస్ట్ వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అమూ ల్యమని అన్నారు. మూడు లక్షల మందికి పైగా విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు (ప్రోస్టె టిక్స్) అందజేసి దేశంలోనే నాలుగో స్థానంలో ఉండటం ఈ ట్రస్ట్ మన విజయనగరం జిల్లాలో ఉండటం మరింత గర్వకారణం అన్నారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు కావలసిన అనేక రకాల సదుపాయాలు కల్పించడంతో పాటు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, కృత్రిమ అవయ వాలు, వాకర్లు మరియు చేతి కర్రలు సంస్థ ద్వారా అందించడం వారి సేవా నిరతని తెలియ జేస్తుందన్నారు. అలాగే గురుదేవ ట్రస్ట్ ద్వారా క్యాన్సర్ వైద్య సేవలు అందించడం కూడా శుభపరిణామం అన్నారు. విశ్వ విజేతలను తీసుకు రావడంతో పాటు వారు గెలుచుకున్న ప్రపంచ కప్‌ను సైతం నిర్వాహకులతో మాట్లాడి తీసుకు రావడం గురుదేవ ట్రస్ట్ యొక్క విధానాన్ని తెలియ జేస్తుందన్నారు. ప్రపంచ కప్ మహిళ అంధుల విజేతలకు హిందుస్థాన్ షిప్ యార్డ్ భాగస్వామ్యం చాలా అద్భుతమనీ, జట్టులోని 16 మందికి ఒక్కరికి 50 వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందించడం పట్ల హిందుస్థాన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి, హిందుస్థాన్ షిప్ యార్డ్ ఫైనాన్స్ అండ్ కమర్షియల్ డైరెక్టర్ కిరణ్, ఇండియన్ బ్లైండ్ ఉమెన్ క్రికెట్ చైర్మన్ అజయ్ రెడ్డి, గురుదేవా ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు, డాక్టర్ ఫణీంద్ర, ట్రస్ట్ మెంబర్ బి ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ: అక్టోబర్ 4, 2026 :** జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను అక్టోబర్ 5, సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా గుండె జబ్బులను ముందుగానే తెలుసుకోవచ్చా అధ్యయనాల్లో ఏం తేలింది



కంటి పరీక్ష అంటే కేవలం చూపు సమస్యలు, కంటి ఒత్తిడి లేదా ఇతర కంటి వ్యాధులను గుర్తించడమే కాదు. మన శరీరంలోని రక్తనాళాలను కోత లేకుండా, ఎలాంటి రంగు ద్రావణం ఇంజెక్షన్ అవసరం లేకుండా, నేరుగా పరిశీలించగలిగే ఏకైక ప్రదేశం కంటి వెనుక భాగంలోని రెటీనా. రెటీనా మెదడుకు ఒక విస్తరణగా ఉండడంతోపాటు, అందులోని చిన్న రక్తనాళాలు శరీరంలోని సూక్ష్మ రక్తనాళాల పరిస్థితిని ప్రతిబింబిస్తాయి. అందువల్ల సాధారణ కంటి పరీక్షల్లో కనిపించే కొన్ని మార్పులు భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యలకు ముందస్తు సంకేతాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక రక్తపోటు, వాపు లేదా అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలు రక్తనాళాల గోడలను దెబ్బతీసినప్పుడు, ఆ ప్రభావం కంటి వెనుక భాగంలోని రెటీనాలో కూడా కనిపించే అవకాశం ఉంటుంది.పరీక్షల్లో తెలుస్తుందా..

రెటీనా స్కాన్‌లో రక్తనాళాలు సన్నబడడం, ధమనులు గట్టిపడటం, ధమనులు-సిరలు కలిసే ప్రాంతాల్లో మార్పులు, చిన్న రక్తస్రావాలు వంటి లక్షణాలను గుర్తించవచ్చు. అధిక రక్తపోటు కారణంగా రెటీనా ధమనుల గోడలు మందంగా మారి రక్తప్రసరణకు అందుబాటులో ఉండే స్థలం తగ్గుతుంది. అలాగే గట్టిపడిన ధమనులు వాటి కిందుగా వెళ్లే సిరలపై ఒత్తిడి కలిగించడం వల్ల ప్రత్యేకమైన మార్పులు కనిపిస్తాయి. రక్తనాళాల అంతర్గత పొర దెబ్బతినడం వల్ల చిన్న లీకేజీలు లేదా సూక్ష్మ రక్తస్రావాలు కూడా కనిపించే వీలు ఉంది. అరుదైన సందర్భాల్లో పసుపు రంగులో కనిపించే కొలెస్ట్రాల్ ముక్కలు రెటీనాలో గుర్తించబడతాయి. ఇవి కనిపిస్తే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉంటుంది.ఈ అంశాలు కూడా కీలకమే..సాధారణంగా గుండెపోటు ప్రమాదాన్ని అంచనా వేయడానికి వయస్సు, ధూమపానం, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి అంశాల ఆధారంగా ప్రమాద అంచనా పద్ధతులను వైద్యులు ఉపయోగిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో ఈ అంచనాల్లో మధ్యస్థ ప్రమాదంలో ఉన్న వ్యక్తుల్లో భవిష్యత్తులో అకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్యలు వస్తాయి. ఈ నేపథ్యంలో రెటీనా చిత్రాలను విశ్లేషించే కృత్రిమ మేధ ఆధారిత పద్ధతులు రక్తనాళాల వెడల్పు, మెలికలు, శాఖలుగా విడిపోయే విధానం వంటి అంశాలను పరిశీలించి రక్తనాళాల వయస్సును అంచనా వేయడానికి ఉపయోగపడుతున్నాయి. యూకే బయోబ్యాంక్ ఆధారంగా నిర్వహించిన పరిశోధనల్లో రెటీనా రక్తనాళాల ఆధారిత అంచనాలు గుండెపోటు, పక్షవాతం ప్రమాదాన్ని సంప్రదాయ ప్రమాద అంచనా పద్ధతులకు సమానంగా అంచనా వేయగలవని తేలింది. అయితే కొన్ని పరిశోధనల్లో ఇప్పటికే ఉన్న ప్రమాద అంచనాకు రెటీనా సమాచారాన్ని జోడించడం వల్ల అదనపు ప్రయోజనం పెద్దగా కనిపించలేదు. కాబట్టి దీనిని ప్రస్తుత గుండె పరీక్షలకు ప్రత్యామ్నాయంగా కాకుండా, అదనపు సమాచారాన్ని అందించే సాధనంగా చూడాలి.ఇతర సమస్యలు ఉన్నా.. కంటి వైద్యుడు రెటీనా రక్తనాళాల్లో అధిక రక్తపోటుకు సంబంధించిన మార్పులు లేదా సూక్ష్మ రక్తనాళాలు సన్నబడడాన్ని గుర్తిస్తే, దాన్ని కేవలం కంటి సమస్యగా తీసుకోకూడదు. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు వైద్యుడిని సంప్రదించి అవసరమైన గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం మంచిది. సాధారణ కంటి పరీక్ష ద్వారా గుండె జబ్బును నేరుగా నిర్ధారించలేకపోయినా, శరీరంలోని రక్తనాళాల ఆరోగ్యంపై ముఖ్యమైన సంకేతాలు లభించే అవకాశం ఉంది. అందువల్ల కంటి పరీక్షలు భవిష్యత్తులో దాగి ఉన్న గుండె సంబంధిత ప్రమాదాలను గుర్తించడంలో సహాయక సాధనంగా మారే అవకాశం ఉంటుంది

# భోజనం చేశాక తరచూ ఛాతిలో నొప్పి లేదా మంట వస్తున్నాయా అయితే జాగ్రత్త



భారీగా భోజనం చేసిన తర్వాత ఛాతిలో నొప్పి, మంట లేదా అసౌకర్యం కలిగితే చాలామంది దాన్ని సాధారణంగా గ్యాస్, ఎసిడిటీ లేదా అజీర్తిగా భావిస్తారు. అయితే ప్రతి సందర్భంలోనూ ఇది కేవలం జీర్ణ సమస్యే అని నిర్ధారించలేం. కొన్ని సందర్భాల్లో ఛాతి నొప్పి గుండెపోటుకు తొలి సంకేతంగా కూడా ఉండే అవకాశం ఉంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనిలో అడ్డంకి ఏర్పడడం వల్ల గుండె కండరాలకు ఆక్సిజన్ అందక గుండెపోటు సంభవిస్తుంది. మరోవైపు, జీర్ణాశయంలోని ఆమ్లం అన్నవాహికలోకి పైకి రావడం వల్ల గుండెల్లో మంట, ఛాతి అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి. రెండు సమస్యలు ఛాతి ప్రాంతంలోనే అనిపించడం వల్ల వాటిని గుర్తించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది.సమస్య ఎలా ఉంటుంది..

సాధారణంగా గుండెల్లో మంట వచ్చినప్పుడు రొమ్ము ఎముక వెనుక భాగంలో మంటగా అనిపించి, అది గొంతు వరకు వ్యాపిస్తుంది. నోటిలో పుల్లని లేదా చేదు రుచి రావడం, ఆహారం పైకి రావడం, త్రేన్పులు, కడుపు నిండినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఎక్కువగా భోజనం చేసిన తర్వాత లేదా భోజనం చేసిన వెంటనే పడుకున్నప్పుడు ఈ సమస్య ఎక్కువ అవుతుంది. అయితే అన్నవాహికలో ఆమ్లం పైకి రావడం వల్ల ప్రతిసారీ మంటగానే అనిపించదు. అందుకే ఛాతిలో అసౌకర్యాన్ని కేవలం ఎసిడిటీగా భావించి పదేపదే మందులు వేసుకోవడం కంటే, సమస్య తరచూ వస్తుంటే వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

ఇలా నొప్పి వస్తే..గుండెకు సంబంధించిన ఛాతి నొప్పి సాధారణంగా ఛాతి మధ్యలో ఒత్తిడి, బిగుతు, బరువుగా లేదా నొక్కుతున్నట్లుగా అనిపిస్తుంది. కొద్దిసేపు ఉండి తగ్గిపోయి మళ్లీ వస్తుంది లేదా క్రమంగా తీవ్రత పెరుగుతుంది. ఈ నొప్పి చేతులు, వీపు, మెడ, దవడ, భుజాలు లేదా పొత్తికడుపు పైభాగానికి వ్యాపించే అవకాశం ఉంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమటలు, వికారం, వాంతులు, తల తిరగడం, అసాధారణ అలసట లేదా గుండె వేగంగా లేదా అసమానంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా మహిళల్లో ఛాతి నొప్పికి బదులుగా అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం లేదా వీపు, భుజం, దవడ ప్రాంతాల్లో అసౌకర్యం కనిపించే అవకాశం ఉంది.కారణాలు ఏమిటి..ధూమపానం, అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, గతంలో గుండె సంబంధిత సమస్యలు లేదా కుటుంబంలో చిన్న వయసులోనే గుండె జబ్బులు వచ్చిన చరిత్ర ఉన్నవారు ఛాతి నొప్పిని మరింత తీవ్రంగా పరిగణించాలి. అయితే ఎలాంటి ప్రమాద కారకాలు లేని వారిలోనూ గుండె సంబంధిత సమస్యను పూర్తిగా తోసిపుచ్చలేం. తొలిసారి వచ్చిన ఛాతి నొప్పి, కారణం తెలియని నొప్పి, కొన్ని నిమిషాల పాటు కొనసాగడం లేదా తగ్గి మళ్లీ రావడం, చేతి, దవడ, వీపు లేదా పొత్తికడుపుకు వ్యాపించడం వంటి లక్షణాలు కనిపిస్తే అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమటలు, వికారం, తల తిరగడం లేదా బలహీనతతోపాటు ఛాతి అసౌకర్యం ఉంటే ఆలస్యం చేయకూడదు.

ఆసుపత్రిలో సాధారణంగా ఎలక్ట్రోకార్డియోగ్రామ్ (ఈసీజీ), గుండె కండరాలకు నష్టం జరిగిందో లేదో తెలుసు కునేందుకు ట్రోపోనిన్ వంటి పరీక్షలు నిర్వహిస్తారు. గుండెపోటు అయితే రక్తప్రసరణను వీలైనంత త్వరగా పునరుద్ధరించడం కీలకం కాబట్టి చికిత్సలో ఆలస్యం ప్రమాదకరంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ట్యాంకర్‌తో పొలానికి నీళ్లు పెట్టుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్త వీడియో




కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతులపరిస్థితి ఎలా మారిపోయిందో తెలిసిందే.. ఓ వైపు వర్షాలు లేక, మరోవైపు కరెంట్ అందక వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. అన్నదాతలు పంటను ఎలా కాపాడుకోవాలంటూ బిక్కుబిక్కుమంటూ కాలమెళ్లదీస్తున్నారు. పంటను ఎండిపోకుండా ఉంచేందుకు చేసేదేమి లేక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.

రేవంత్ సర్కార్ పాలనలో తమ పరిస్థితి ఎలా ఉందో స్వయంగా ఓ కాంగ్రెస్ కార్యకర్త కండ్లకు కట్టినట్టు చూపించాడు. నీరు లేకపోవడం, కరెంట్ అందకపోవడంతో నల్లగొండకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త రజక వెంకట్ ట్యాంకర్‌తో వరి పొలానికి నీళ్లు పెడుతున్న వీడియోను పోస్ట్ చేశాడు..ఓ వైపు వర్షాలు లేక, మరోవైపు కరెంట్ అందక వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. అన్నదాతలు పంటను ఎలా కాపాడుకోవాలంటూ బిక్కుబిక్కుమంటూ కాలమెళ్లదీస్తున్నారు. పంటను ఎండిపోకుండా ఉంచేందుకు చేసేదేమి లేక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.రేవంత్ సర్కార్ పాలనలో తమ పరిస్థితి ఎలా ఉందో స్వయంగా ఓ కాంగ్రెస్ కార్యకర్త కండ్లకు కట్టినట్టు చూపించాడు. రేవంత్ సర్కార్ పాలనలో తమ పరిస్థితి ఎలా ఉందో స్వయంగా ఈ వీడియో ఉందో చెప్పకనే చెబుతోంది

# తప్పతాగి ట్రక్ డ్రైవర్ వీరంగం ఎమ్మెల్యేపై దాడికి యత్నం



ఓ ట్రక్ డ్రైవర్ తప్పతాగి వీరంగం సృష్టించాడు. ఏకంగా ఎమ్మెల్యే కార్యాలయం ముందే ఓ వాహనాన్ని ట్రక్కుతో ఢీకొట్టాడు. ఇదేంటని ప్రశ్నించిన స్థానికులపై తిరగబడ్డాడు. ఆఖరికి ఎమ్మెల్యే మాట్లాడే ప్రయత్నం చేసినా అతడిపై కూడా దాడికి యత్నించాడు. లారీలో నుంచి కత్తితీసి దాడి చేయబోయాడు. అస్సాం లోని సోనిట్‌పూర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అస్సాంలోని సోనిట్‌పూర్‌లో శనివారం మద్యం మత్తులో ఉన్న ఓ ట్రక్ డ్రైవర్ బీజేపీ ఎమ్మెల్యేపై కార్యాలయం ముందు పార్క్‌చేసి ఉన్న ఓ వాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో ఇదేంటని అక్కడే బీజేపీ కార్యకర్తలు, ఎమ్మెల్యే ప్రశ్నించగా వారిపై తిరగబడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బర్చల్లా నియోజకవర్గ ఎమ్మెల్యేరితు బరన్ శర్మ కార్యాలయం ముందర ఈ ఘటన జరిగింది.

రితు బరన్ శర్మ తన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కూర్చుని మాట్లాడుతుండగా గేటు ముందు ఓ కార్యకర్తకు చెందిన వాహనాన్ని ట్రక్‌డ్రైవర్ ఢీకొట్టాడు. దాంతో వారు బయటికి వచ్చి ట్రక్ డ్రైవర్‌ను ప్రశ్నించారు. దాంతో డ్రైవర్ వాళ్లపై తిరగబడ్డాడు.స్థానికులపై తిరగబడ్డాడు. ఆఖరికి ఎమ్మెల్యే మాట్లాడే ప్రయత్నం చేసినా అతడిపై కూడా దాడికి యత్నించాడు. లారీలో నుంచి కత్తితీసి దాడి చేయబోయాడు. అస్సాంలోని సోనిట్‌పూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. అస్సాంలోని సోనిట్‌పూర్‌లో శనివారం మద్యం మత్తులో ఉన్న ఓ ట్రక్ డ్రైవర్ బీజేపీ ఎమ్మెల్యేపై కార్యాలయం ముందు పార్క్‌చేసి ఉన్న ఓ వాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో ఇదేంటని అక్కడే బీజేపీ కార్యకర్తలు, ఎమ్మెల్యే ప్రశ్నించగా వారిపై తిరగబడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.దాంతో వారు బయటికి వచ్చి ట్రక్ డ్రైవర్‌ను ఈ క్రమంలో ఎమ్మెల్యే కూడా జోక్యం చేసుకుని డ్రైవర్‌కు సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు.ఇదేంటని అక్కడే బీజేపీ కార్యకర్తలు, ఎమ్మెల్యే ప్రశ్నించగా వారిపై తిరగబడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాంతో మరింత రెచ్చిపోయిన ట్రక్ డ్రైవర్ తన లారీలో నుంచి కత్తిని బయటికి తీసి ఎమ్మెల్యేపై దాడికి యత్నించాడు.కార్యకర్తలు అడ్డుకుంటున్నా ఆ డ్రైవర్ వారిని తోసుకుంటూ ఎమ్మెల్యేపై దాడికి ప్రయత్నించాడు. దాంతో స్థానికులు, కార్యకర్తలు కలిసి ఆడ్రైవర్‌కు దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీ సులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో ఎమ్మెల్యే శర్మకు ఎలాంటి గాయాలు కాలేదు. కానీ ఒక హోమ్ గార్డుకు, ఇద్దరు పార్టీ కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి.

# మనసు బాధకు ఓ ఫోన్‌కాల్ 'టెలీ మానస్'

- 14416కు ఫోన్ చేస్తే 20కి పైగా భాషల్లో ఉచిత కౌన్సెలింగ్

**నాగర్ కర్నూల్ (బిజినపల్లి), అక్టోబర్ 4:** శరీరానికి అనారోగ్యం వస్తే వైద్యుడిని సంప్రదిస్తాం. మరి మనసుకు బాధ కలిగితే.. ఒత్తిడి, ఆందోళన, నిరాశ, చిరాకు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి 'టెలీ మానస్' సేవలు అండగా నిలుస్తున్నాయి. మానసిక సమస్యలను ఎవరితో చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్న వారికి ఫోన్ ద్వారా నిపుణుల సలహాలు, సూచనలు అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఈ సేవలను అందిస్తున్నారు. 14416 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే శిక్షణ పొందిన కౌన్సెలర్లు, మానసిక వైద్య నిపుణులు 24 గంటలూ అందుబాటులో ఉంటారు. 20కి పైగా భాషల్లో ఉచితంగా కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్యంపై సూచనలు అందిస్తున్నారు పరీక్షల్లో అనుకున్న మార్కులు రాకపోవడం, ఉద్యోగంలో ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ప్రేమలో వైఫల్యం, అప్పుల భారం, ఒంటరితనం, భవిష్యత్తుపై ఆందోళన వంటి కారణాలతో మానసికంగా కుంగిపోయిన వారు టెలీ మానస్ సేవలను వినియోగించుకోవచ్చు. బాధితులు చెప్పే సమస్యను కౌన్సెలర్లు ఓపిగ్గా విని ధైర్యం కల్పిస్తారు. అవసరమైతే మానసిక వైద్య నిపుణుడికి కాల్‌ను అనుసంధానం చేస్తారు.సమస్య తీవ్రంగా ఉన్న సందర్భాల్లో సమీపంలోని జిల్లా ఆసుపత్రిలో మానసిక వైద్యుడిని సంప్రదించేలా మార్గనిర్దేశం చేస్తారు. తద్వారా బాధితులు మానసికంగా కుంగిపోకుండా ఆత్మవిశ్వాసం పెంపొందించుకునే అవకాశం ఉంటుంది. టెలీ మానస్ సేవలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో 14416 టోల్‌ఫ్రీ నంబర్‌ను ప్రదర్శించి విస్తృత ప్రచారం నిర్వహిస్తే మరింత మందికి ప్రయోజనం చేకూరుతుందని పలువురు సూచిస్తున్నారు. టెలీ మానస్: 14416/1800-891-4416 మానసిక సమస్యలపై సహాయం కోసం ఉచితంగా సంప్రదించవచ్చు.

# రక్త పరీక్షలు చేయట్లే టీ-డయాగ్నోస్టిక్స్

## ఆగమాగం రీఏజెంట్స్ లేక నిలిచిన టెస్టులు



**హైదరాబాద్, అక్టోబర్ 3 :** పేదలకు ఉచితంగా వైద్యపరీక్షలు అందించాలనే సదుద్దేశంతో బీఆర్ఎస్ హయాంలో 2018లో ప్రవేశపెట్టిన టీ-డయాగ్నోస్టిక్స్‌పై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రీఏజెంట్స్ కొరత కారణంగా ప్రధాన టెస్టులు నిలిచిపోయినట్టు తెలుస్తున్నది. ప్రభు త్వ దవాఖానల్లో బ్లడ్‌షుగర్ లెవల్స్ కోసం నిర్వహించే హెచ్‌బీఏ1సీ(గ్లైకేటెడ్ హిమోగ్లోబిన్) మెగ్నీషియం టెస్ట్, సీరమ్ క్రియాటినిన్, టోటల్ ఐరన్-బైండింగ్ కెపాసిటీ(టీఐబీసీ), సీ-రియాక్టివ్ ప్రొటీన్ (సీఆర్పీ) తదితర పరీక్షలు పూర్తిగా నిలిచిపోయినట్టు తెలిసింది. దవాఖానల్లో వైద్యపరీక్షలు నిర్వహించాలంటే రీఏజెంట్స్ తప్పనిసరి. రీఏజెంట్స్ సరఫరా చేసిన ఏజెన్సీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.400 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్టు సమాచారం. చెల్లింపులో జాప్యం చేయడంతో ఏజెన్సీలు సరఫరా నిలిపివేసినట్టు తెలిసింది. దీంతో ప్రభుత్వ దవాఖానల్లో మూడు నెలలకుపైగా వైద్య పరీక్షలు నిలిచిపోయాయి. దీంతో రోగులు ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. నాడు కేసీఆర్ దూరదృష్టితో..ప్రభుత్వ దవాఖానలకు వచ్చే పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య పరీక్షలు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో నాడు కేసీఆర్ టీ-డయాగ్నోస్టిక్స్‌ను ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టారు. హైదరాబాద్ నారాయణగూడలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ప్రధాన హబ్‌గా టీ-డయాగ్నోస్టిక్స్ ఏర్పాటు చేసింది. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. 32 మైక్రోబయోలజీ, పాథాలజీ, బయోకెమిస్ట్రీ ల్యాబ్స్‌తో కూడిన హబ్స్‌ను ఏర్పాటు చేసింది. పీహెచ్‌సీలు, బస్తీ, పల్లె దవాఖానలు, కమ్యూనిటీ సెంటర్లలో 1,546చోట్ల స్పోక్స్(చిన్న కేంద్రాలు) నెలకొల్పింది. ఫలితాలు వెంటనే వచ్చే టెస్టులను స్పోక్స్‌లలో, సమయం పట్టేవి హబ్‌లలో నిర్వహించేలా చర్యలు చేపట్టింది.

# ఏ వంట నూనె వాడారో చెప్పాల్సిందే హోటళ్లు, రెస్టారెంట్లకు యూపీలో కొత్త రూల్స్



గతంతో పోలిస్తే ఫుడ్ సేఫ్టీపై మన ప్రభుత్వాలు ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. కల్తీ ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారం విషయంలో కేంద్ర ప్రభుత్వంతోపాటు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. తాజాగా, ఉత్తర ప్రదేశ్ ఒక ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. రెస్టారెంట్లు, హోటళ్లలో వాడే వంట నూనె గురించి వినియోగదారులకు తప్పనిసరిగా వెల్లడించాల్సిందే. ఈ మేరకు ఉత్తర ప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎస్‌డీఏ) దీనిపై ఆదేశాలు జారీ చేసింది.అలాగే, ఆహార భద్రత విషయంలో ఇంకొన్ని సేఫ్టీ రూల్స్‌ను కూడా ఎఫ్ఎస్‌డీఏ సూచించింది. దీని ప్రకారం.. ఇకపై ఉత్తర ప్రదేశ్‌లోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, ఇతర ఆహార తయారీ సంస్థలు ఏవైనా తాము ఏ నూనెతో ఆహారం తయారు చేస్తున్నాయో తప్పనిసరిగా వెల్లడించాల్సిందే. దీనివల్ల వినియోగదారులకు తాము తినే ఆహారంపై ఒక స్పష్టత వస్తుంది. మెనూలోని ప్రతి ఐటంకు సంబంధించి నూనె వివరాల్ని తెలపాలి. అలాగే, కిచెన్ హైజీన్ గురించి కూడా కస్టమర్లకు తెలియజేయాలి. అలాగే, ఏమైనా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు ఒక క్యూఆర్ కోడ్‌ను రూపొందించాలి. దీన్ని స్కాన్ చేయడం ద్వారా వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు వీలు కల్పించాలి. అలాగే, ఆ రికార్డుల్ని భద్రపరచాలి. సెంట్రల్ బోర్డ్ లైసెన్స్ కలిగిన హోటళ్లు, 10కంటే ఎక్కువ హోటళ్లు నిర్వహించే సంస్థలు తప్పనిసరిగా మెనూ కార్డ్ పాటించాలి. వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ ఫుడ్ గురించి ప్రత్యేకంగా వివరించాలి. ఈ మెనూలో వంట నూనె వివరాలతోపాటు ఫుడ్ కలర్స్, స్వీటెనర్స్, అలర్జీ కలిగించే పదార్థాల గురించి కూడా ఉండాలి.

నిషేధిత రంగుల్ని, హానికర పదార్థాల్ని వంటలో వాడరాదు. ఆహార పదార్థాల్లో రసాయనాలు, లిక్విడ్ నైట్రోజన్ కూడా నిషేధమే. ఎఫ్ఎస్-ఎస్ఏఐ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ కనెక్ట్ క్యూఆర్ కోడ్‌ను మెనూలో పొందురచాలి. రిఫ్రిజరేటర్లు, డీప్ ఫ్రీజర్లలో తగినంత టెంపరేచర్ మెయిన్‌టైన్ చేయాలి. ఏ పదార్థాన్ని ఎప్పుడు తయారు చేశారు..

ఎప్పుడు ఫ్రీజర్‌లలో ఉంచారు వంటి విషయాలపై రికార్డు మెయిన్‌టైన్ చేయాలి. కిచెన్‌లలో తగిన వెంటిలేషన్, లైటింగ్ ఉండేలా చూసుకోవాలి.

ఇలాంటి అనేక నిబంధనల్ని హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, క్లౌడ్ కిచెన్స్ వంటివన్నీ కచ్చితంగా పాటించాల్సిందే అని యూపీ ప్రభుత్వం ఆదేశించింది.

# వయస్సు పెరుగుతున్నకొద్దీ మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవాలి ఎందుకంటే.



మనిషి ఆలోచించడం, జ్ఞాపకాలను గుర్తుంచుకోవడం, ఇతరులతో మాట్లాడడం, చుట్టూ ఉన్నవారితో సంబంధాలు ఏర్పరచుకోవడం వంటి ప్రతి అంశంలో మెదడు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే మెదడు ఆరోగ్యంపై అవగాహన చాలాసార్లు జ్ఞాపకశక్తి తగ్గడం లేదా ఇతర మార్పులు స్పష్టంగా కనిపించిన తర్వాతే మొదలవుతుంది. వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరింత ముఖ్యమవుతోంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో స్వతంత్రంగా జీవించడానికి, సామాజికంగా చురుకుగా ఉండటానికి, రోజువారీ పనులను సక్రమంగా నిర్వహించడానికి మెరుగైన జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం అవసరం. వయసుతో వచ్చే జ్ఞాపకశక్తి క్షీణత కొందరిలో డిమెన్షియాకు దారితీసే అవకాశం ఉంది. అందుకే మెదడు ఆరోగ్యంపై చిన్న వయసు నుంచే దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మెదడులో జీవసంబంధమైన మార్పులు మొదటి జ్ఞాపకశక్తి లోపం కనిపించకముందే ప్రారంభమవుతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలోని గుండె, జీర్ణవ్యవస్థ, కాలేయం ఆరోగ్యం కూడా మెదడు పనితీరుతో పరస్పరం అనుసంధానమై ఉంటాయి. జీవితాంతం మెదడును చురుకుగా ఉంచడం ద్వారా కాగ్నిటివ్ రిజర్వ్ ను పెంచుకోవచ్చు. ఇది వయసుతో వచ్చే మార్పులు, మెదడు కణాల పనితీరు తగ్గినప్పటికీ ఆలోచనా సామర్థ్యాన్ని కొంతకాలం మెరుగ్గా కొనసాగించడంలో సహాయపడుతుంది.భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడి.. మెదడు ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఆర్థిక భద్రత కోసం సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా పొదుపు చేసినట్లే, మెదడు ఆరోగ్యానికి కూడా జీవితాంతం మంచి అలవాట్లను కొనసాగించడం అవసరం. దీనికోసం ప్రత్యేకమైన లేదా కష్టమైన పద్ధతులు పాటించాల్సిన అవసరం లేదు. రోజువారీ జీవితంలో పాటించే ఆరోగ్యకరమైన అలవాట్లే మెదడుకు బలమైన, అనుకూలమైన నాడీ సంబంధాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. అదే సమయంలో మెదడు పనితీరులో మార్పులకు సంబంధించిన కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. తరచూ స్వల్పకాలిక విషయాలను మర్చిపోవడం, ఒకే ప్రశ్నను పదేపదే అడగడం, రోజువారీ వస్తువులను తరచూ ఎక్కడ పెట్టారో మర్చిపోవడం, పరిచయమైన పదాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది పడడం, సాధారణ పనులు చేయడంలో సమస్యలు ఎదురవడం లేదా బాగా తెలిసిన ప్రదేశాల్లోనే దారి తప్పడం వంటి లక్షణాలను వృద్ధాప్యంలో సహజమైన మార్పులుగా భావించకూడదు. ఇవి ప్రతిసారీ డిమెన్షియాకు సంకేతాలు కాకపోయినా, వైద్యుల ద్వారా కారణాన్ని తెలుసుకోవడం అవసరం. డిప్రెషన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి కొన్ని కారణాలను గుర్తించి చికిత్స చేయడం ద్వారా సమస్యను పూర్తిగా తగ్గించే అవకాశం కూడా ఉంటుంది.

జీవనశైలి ఎంపికలు ముఖ్యం.. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతిరోజూ చేసే జీవనశైలి ఎంపికలు కీలకంగా ఉంటాయి. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్తప్రసరణ మెరుగుపడి కొత్త నాడీ సంబంధాల అభివృద్ధికి సహాయపడుతుంది. వారంలో చాలా రోజుల పాటు రోజుకు కనీసం 30 నిమిషాల వేగవంతమైన నడక కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన నిద్ర కూడా అంతే ముఖ్యం. లోతైన నిద్ర సమయంలో మెదడు తనలో పేరుకుపోయే కొన్ని హానికరమైన ప్రోటీన్లను తొలగించే ప్రక్రియను నిర్వహిస్తుంది. క్రమంగా ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం ఈ సహజ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. సామాజికంగా చురుకుగా ఉండడంకూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడడం, ఆలోచనలు పంచుకోవడం, సమాజంతో అనుబంధంగా ఉండడం ద్వారా మెదడు వివిధ సామాజిక అంశాలను నిరంతరం విశ్లేషిస్తూ చురుకుగా ఉంటుంది. అలాగే కొత్త విషయాలు నేర్చుకోవడం కూడా మెదడును సవాలు చేస్తుంది. కొత్త భాష నేర్చుకోవడం, సంగీత వాయిద్యం సాధన చేయడం లేదా కొత్త ప్రదేశాలు, మార్గాలను అన్వేషించడం వంటి అనుభవాలు కొత్త నాడీ సంబంధాల ఏర్పాటును ప్రోత్సహిస్తాయి.

అనేక అంశాల్లో మార్పులు అవసరం..డిమెన్షియా ప్రమాదానికి సంబంధించిన అనేక అంశాల్లో జీవితకాలంలో మార్చుకోగలిగే కారణాలు కూడా ఉన్నాయని 2024 లాన్సెట్ కమిషన్ నివేదిక సూచిస్తోంది.

బాల్యంలో విద్య నుంచి అధిక రక్తపోటు, మద్యపానం, శారీరక చురుకు దనం వరకు పలు అంశాలు భవిష్యత్తులో మెదడు ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. అందువల్ల జ్ఞాపకశక్తి తగ్గడం లేదా ఆలోచనా సామర్థ్యంలో మార్పులు వచ్చిన తర్వాత మాత్రమే మెదడు ఆరోగ్యంపై దృష్టి పెట్టడం కాకుండా, చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడం అవసరం. మెదడు ఆరోగ్యాన్ని కూడా ఇతర శారీరక ఆరోగ్య అంశాల మాదిరిగానే రోజువారీ ఆరోగ్య సంరక్షణలో భాగంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. స్పష్టంగా ఆలోచించడం, స్వతంత్రంగా జీవించడం, కుటుంబం,

సమాజంతో చురుకుగా అనుబంధం కొనసాగించడం వంటి సామర్థ్యాలను ఎక్కువ కాలం కాపాడు కోవాలంటే ముందుగానే మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# డిజిటల్ తెరలను ఎక్కువ సేపు వీక్షిస్తున్నారా కంటి సమస్యలు పెరుగుతున్నాయంటున్న నిపుణులు



స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర డిజిటల్ తెరలు నేటి జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. రోజులో ఎక్కువ సమయం వీటిని చూస్తూ గడపడం, తగినంత నిద్ర లేకపోవడం, ఎక్కువసేపు దగ్గరగా ఉన్న వస్తువులనే చూడడం, శారీరక శ్రమ తగ్గడం, పోషకాహారం తీసుకోకపోవడం, బయట గడిపే సమయం తగ్గిపోవడం వంటి అలవాట్లు కళ్లపై అదనపు భారాన్ని పెంచుతున్నాయి. వయసు పెరిగే కొద్దీ చూపు మందగించడం సహజమేనని చాలామంది భావిస్తారు. అయితే ప్రస్తుత జీవనశైలి కారణంగా చిన్న వయస్సులోనే కళ్ల అలసట, పొడిబారడం, మంట, చికాకు, చూపు సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే తెరలను చూడడం వల్ల కళ్లు ఒక్కసారిగా వృద్ధాప్యానికి గురవుతాయని కాదు. జీవనశైలిలోని కొన్ని అలవాట్లు కళ్లపై ఒత్తిడిని పెంచుతాయి.ఎలాంటి సమస్యలు వస్తాయి..

ఎక్కువసేపు తెరలను చూస్తూ పనిచేసేటప్పుడు మనం సాధారణం కంటే తక్కువగా రెప్పలు వేస్తాం. కొన్నిసార్లు పూర్తిగా రెప్పలు మూయక పోవడం వల్ల కంటి ఉపరితలాన్ని తేమగా ఉంచే పొర అస్థిరంగా మారుతుంది. దీంతో కళ్లు పొడిబారడం, మంట, చికాకు, నీరు కారడం లేదా కంట్లో ఏదో ఉన్నట్లుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఎక్కువసేపు దగ్గరగా ఉన్న వస్తువులపై దృష్టి పెట్టడం వల్ల కళ్లకు అలసట కలుగుతుంది. దగ్గర వస్తువుల నుంచి దూరంలోని వస్తువులను చూసేటప్పుడు దృష్టిని మార్చుకోవడంలో తాత్కాలిక ఇబ్బంది ఏర్పడుతుంది. పిల్లలు, యువతలో ఎక్కువసేపు దగ్గరగా చదవడం లేదా తెరలను చూడడం, బయట తగినంత సమయం గడపకపోవడం వంటి అంశాలు హ్రస్వదృష్టి సమస్య పెరగడంతో సంబంధం కలిగి ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి.

నిద్ర ముఖ్యం.. కళ్ల ఆరోగ్యానికి నిద్ర కూడా ఎంతో ముఖ్యం. పని, రాత్రివేళ ఫోన్ వినియోగం లేదా ఎక్కువసేపు వినోద కార్యక్రమాలు చూడడం కోసం నిద్రను తగ్గించుకోవడం వల్ల కళ్లు పూర్తిగా కోలుకునే సమయం తగ్గుతుంది. తరచూ సరిగా నిద్రపోని వారికి కళ్లు పొడిబారడం, అలసట, వెలుతురును తట్టుకోలేకపోవడం, దృష్టిని కేంద్రీకరించడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదురవుతాయి. అలాగే పొగతాగడం, నియంత్రణలో లేని మధుమేహం, అధిక రక్తపోటు, అనారోగ్యకరమైన ఆహారం వంటి అంశాలు కొన్ని కంటి వ్యాధుల ముప్పును పెంచే అవకాశం ఉంది. కూరగాయలు, పండ్లు, గింజలు వంటి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, ముఖ్యంగా పిల్లలు బయట ఎక్కువ సమయం గడపడం కళ్ల ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది.అయితే స్క్రీన్ లను చూడడం పూర్తిగా వదిలేయాల్సిన అవసరం లేదు. వాటిని సరైన విధానంలో ఉపయోగించడం ముఖ్యం. ఎక్కువసేపు స్క్రీన్‌ను చూసేటప్పుడు 20-20-20 విధానాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకు ఒకసారి సుమారు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడాలి. తెరను కళ్లకు సౌకర్యంగా ఉండే దూరంలో ఉంచడం, గది వెలుతురు,మంట, చికాకు, చూపు సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే తెరలను చూడడం వల్ల కళ్లు ఒక్కసారిగా వృద్ధాప్యానికి గురవుతాయని కాదు. జీవనశైలిలోని కొన్ని అలవాట్లు కళ్లపై ఒత్తిడిని పెంచుతాయి.ఎలాంటి సమస్యలు వస్తాయి..కొన్నిసార్లు పూర్తిగా రెప్పలు మూయక పోవడం వల్ల కంటి ఉపరితలాన్ని తేమగా ఉంచే పొర అస్థిరంగా మారుతుంది. దీంతో కళ్లు పొడిబారడం, మంట, చికాకు, నీరు కారడం లేదా కంట్లో ఏదో ఉన్నట్లుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. తెర ప్రకాశాన్ని సరిచేయడం, తరచూ రెప్పలు వేయడం వంటి చిన్న మార్పు లు కళ్లపై ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే చూపు నిరంతరం మసకబారడం, కంటి నొప్పి, కాంతి మెరుపులు, కళ్ల ముందు తేలియాడే మచ్చలు, తీవ్రమైన ఎర్రదనం లేదా చూపులో అకస్మాత్తుగా మార్పు వంటి లక్షణాలను కేవలం తెరల వల్ల వచ్చిన అలసటగా భావించకూడదు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే కంటి వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం. కళ్ల ఆరోగ్యం కేవలం తెరల వినియోగాన్ని తగ్గించడంపైనే కాకుండా తగిన నిద్ర, పోషకాహారం,

శారీరక చురుకుదనం, బయట గడిపే సమయం, క్రమమైన వైద్య సంరక్షణ వంటి మొత్తం జీవనశైలిపై ఆధారపడి ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# మార్నింగ్ వాక్ చేస్తున్న వ్యక్తిపై దాడి చేసి తొక్కి చంపిన ఏనుగు



**బెంగళూరు:** రోడ్డుపై మార్నింగ్ వాక్ చేస్తున్న వ్యక్తిపై ఒక ఏనుగు దాడి చేసింది. అతడ్ని తొక్కి చంపింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించింది. అలాగే ఆ ఏనుగును అడవిలోకి తరిమేందుకు సుమారు వంద మందితో కూడిన ప్రత్యేక బృందాలను అటవీ శాఖ రంగంలోకి దించింది. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 28న ఉదయం 5 గంటల సమయంలో బెంగళూరు శివారు ప్రాంతంలో నివసించే 60 ఏళ్ల నాగరాజ్, ఒక రోడ్డుపై మార్నింగ్ వాక్ చేస్తున్నారు. సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి తప్పించుకున్న ఒక ఏనుగు ఆయనపై దాడి చేసింది. తన పాదాలతో తొక్కి చంపింది. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న అటవీ శాఖ మంత్రి రామలింగ రెడ్డి వెంటనే రాజరాజేశ్వరి ఆసుపత్రిని సందర్శించారు. మృతుడు నాగరాజ్ కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ఆ కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మానవతా దృక్పథంతో ఈ మొత్తాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. కొత్త రోడ్డు నిర్మాణం జరిగినప్పటి నుంచి ఆ ప్రాంతంలో ఏనుగులు సంచరిస్తున్నా యని మంత్రి అన్నారు. ఆ ఏనుగును పట్టుకునేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిందని వివరించారు.మరోవైపు ఒక వ్యక్తిపై దాడి చేసి అతడ్ని చంపిన ఆ ఏనుగు కదలికలను గుర్తించి పట్టుకునేందుకు సుమారు 100 మంది సిబ్బందితో కూడిన మూడు ప్రత్యేక బృందాలు, దుబారే క్యాంప్‌కు చెందిన శిక్షణ పొందిన ఏనుగులను రంగంలోకి దించారు. బన్నేర్‌ఘట్ట అటవీ డివిజన్ దాటి ఆ ఏనుగు మరింత ముందుకు వెళ్లకుండా నిరోధించడానికి అటవీ శాఖ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది.రోడ్డుపై మార్నింగ్ వాక్ చేస్తున్నారు. సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి తప్పించుకున్న ఒక ఏనుగు ఆయనపై దాడి చేసింది. తన పాదాలతో తొక్కి చంపింది. డ్రోన్లతో నిఘాను పెంచింది.అయితే బీఎం కావల్ ప్రాంతంలో ఆ ఏనుగును గుర్తించామని అటవీ శాఖ అధికారి చక్రపాణి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. ఆ ఏనుగును పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలతో ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. అలాగే బన్నెరఘట్ట అటవీ విభాగం పరిధిని దాటి ఏనుగులు బయటకు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# కష్టాల్లో ఉన్న భారత్‌ను సెంచరీతో ఆదుకున్న రాహుల్.

భారత్, వెస్టిండీస్ మధ్య మూడో వన్డేలో టీమిండియా భారీ స్కోరు చేసింది. న్యూచండీగఢ్‌లోని పీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కేవలం ఒక పరుగు చేసి ఔట్ కాగా, విరాట్ కోహ్లీ ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. జేడెన్ సీల్స్ వరుస బంతుల్లో ఇద్దరినీ పెవిలియన్‌కు పంపాడు. రెండు వికెట్లు త్వరగా పడటంతో భారత్‌పై ఒత్తిడి పెరిగింది. ఆ సమయంలో రోహిత్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. రోహిత్ 85 బంతుల్లో 92 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. సెంచరీకి చేరువైన సమయంలో కీమో పాల్ బౌలింగ్‌లో రోహిత్ ఔట్ అయ్యాడు. రుతురాజ్ కూడా 69 బంతుల్లో 57 పరుగులు చేసి జేడెన్ సీల్స్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.కేఎల్ రాహుల్ విశ్వరూపంరాహుల్‌కు ఈ సిరీస్‌లో ఇదే తొలి బ్యాటింగ్ అవకాశం. వచ్చిన అవకాశాన్ని అతడు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. ఆరంభంలో జాగ్రత్తగా ఆడిన రాహుల్ క్రమంగా గేర్ మార్చాడు. 41 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత బౌండరీలతో స్కోరును వేగంగా పెంచాడు. కేవలం 80 బంతుల్లోనే వన్డే కెరీర్‌లో 9వ సెంచరీ నమోదు చేశాడు. చివరకు 87 బంతుల్లో 129 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి.చి వర్లో నమన్ ధీర్, కంబోజ్‌ొరుపులురాహుల్‌కు నమన్ ధీర్ నుంచి మంచి సహకారం



లభించింది. నమన్ధీర్ 21 బంతుల్లో 30 పరుగులు చేశాడు. తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి 9 పరుగులకే ఔట్ అయ్యాడు. అన్షుల్ కంబోజ్ 9 బంతుల్లో 17 పరుగులు చేసి వేగంగా పరుగులు జోడించాడు. దీంతో భారత్ చివరి ఓవర్లలో స్కోరు వేగాన్ని పెంచింది. రాహుల్

# స్టాక్ మార్కెట్లలో జియో సునామీ.. ఐపీఓకు డేట్ ఖరారు..! ఎప్పుడంటే..?




భారత టెలికాం రంగంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన జియో ప్లాట్‌ఫామ్స్.. ఇప్పుడు దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఒక మైలురాయిని సృష్టించడానికి సన్నద్ధమవుతోంది. దేశంలోనే అతిపెద్ద ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఞూూ)తో మార్కెట్లోకి ప్రవేశించడానికి రంగం సిద్ధమైంది. ఈ మెగా ఆఫరింగ్ ద్వారా జియో సుమారు రూ. 37,700 కోట్ల (3.8 బిలియన్ డాలర్లు) భారీ నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గతంలో 2024లో హ్యుందాయ్ మోటార్ ఇండియా జారీ చేసిన రూ. 27,870 కోట్ల ఞూూ రికార్డును అధిగమించనుంది. జియో ప్లాట్‌ఫామ్స్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను 2026 జూన్ 19న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ూజుదీ×)కి దాఖలు చేసింది. దీనికి సంబంధించి 2026 ఆగస్టు 28న సెబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదిత ఞూూ పూర్తిగా 100 శాతం బుక్-బిల్ట్ ఫ్రెష్ ఇష్యూ రూపంలో రానుంది.ఒక్కో ఈక్విటీ షేర్ ఫేస్ వాల్యూ రూ. 10గా నిర్ణయించారు. అక్టోబర్ 21న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుచుకునే అవకాశం ఉండగా.. ఇష్యూ అక్టోబర్ 23 వరకు కొనసాగనుంది. అక్టోబర్ 28న ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ అయ్యే అవకాశముందని తెలుస్తోంది. కంపెనీ గరిష్ఠంగా 27 కోట్ల షేర్లను మార్కెట్‌లోకి జారీ చేయనుంది. ప్రస్తుతం ఈ ఇష్యూలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ (ూఖీూ) అంశం లేదు. ఇష్యూ తర్వాత కంపెనీ చెల్లించే ఈక్విటీ మూలధనంలో ఈ 27 కోట్ల షేర్లు 2.9% వాటాను సూచిస్తాయి. జియో ప్లాట్‌ఫామ్స్ వ్యాపారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రమోట్ చేస్తోంది. 2026 మార్చి 30 నాటికి జియో ప్లాట్‌ఫామ్స్‌లో ఆ సంస్థకు 66.43 శాతం వాటా ఉంది. మిగిలిన యాజమాన్యాన్ని వివిధ ఆర్థిక, వ్యూహాత్మక ఇన్వెస్టర్లు, ఇతర వాటాదారులు కలిగి ఉన్నారు.ఈ కొత్త షేర్లను బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (దీూజు)తో పాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూజు) రెండింటిలోనూ అధికారికంగా లిస్ట్ చేయనున్నారు. ఈ భారీ ఇష్యూ నిర్వహణ కోసం ఖఫీఅఆ టెక్నాలజీస్ లిమిటెడ్‌ను అధికారిక రిజిస్ట్రార్‌గా నియమించారు. ఈ ఆఫరింగ్‌ను విజయవంతం చేయడానికి 19 మంది సభ్యులతో కూడిన పెద్ద బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. టెలికాం రంగంలో దూసుకుపోతున్న ఈ కంపెనీ రాబోయే రోజుల్లో కొత్త టెక్నాలజీలను తీసుకురావడానికి సిద్ధమవుతోంది. 5+ సేవలను మరింత విస్తృతం చేయడానికి, అలాగే ూ× ఆధారిత సేవలను అందించడానికి ఈ నిధులు గణనీయంగా సహాయపడతాయి.

# : కప్పు కొట్టేశాం.. పెద్దల ఆశీర్వాదం తీసుకున్నాం.. వైభవ్ సూర్యవంశీ సంస్కారం చూశారా ?

జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో భారత యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఫైనల్ పోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడిన టీమిండియా కుర్రాళ్లు అసాధారణ పోరాట పటిమను కనబరిచారు. బ్యాటింగ్‌లో హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 211 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఛేదనలో పాకిస్థాన్ జట్టు కూడా గట్టి పోటీనిచ్చింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 192 పరుగులు మాత్రమే చేయగలిగింది. చివరి వరకు నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ పోరులో భారత బౌలర్లు, ఫీల్డర్లు ఒత్తిడిని జయించి 19 పరుగుల తేడాతో అపురూప విజయాన్ని నమోదు చేశారు. ఈ విజయంతో భారత్ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక స్వర్ణ పతకం చేరింది.అబ్బురపరిచిన వైభవ్ సూర్యవంశీగెలుపు ఆనందంలో మునిగిపోయిన భారత ఆటగాళ్లకు పతక ప్రదానోత్సవ వేడుక అత్యంత భావోద్వేగ క్షణంగా నిలిచింది. ఈ వేడుకలో పాల్గొన్న అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసీసీ ఛైర్మన్ జై షా భారత జట్టు సభ్యులను అభినందించారు. ప్రతి ఆటగాడిని పేరు పేరునా పలకరిస్తూ వారి ప్రదర్శనను ప్రశంసించారు. ఈ క్రమంలోనే యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ జై షా వద్దకు రాగానే, పెద్దలపట్ల గౌరవాన్ని చాటే భారతీయ సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయన పాదాలకు నమస్కరించారు. ఈ హృదయపూర్వక దృశ్యం అక్కడున్న అందరి దృష్టిని ఆకర్షించింది. మైదానంలో దూకుడుగా ఆడే ఈ కుర్రాడు మైదానం వెలుపల చూపిన వినయవిధేయతలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.ఈ టోర్నమెంట్ అంతటా భారత యువ ఆటగాళ్ళు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఒత్తిడిని జయించి ఆడే తత్వంతో పాటు, క్రీడా స్ఫూర్తిని




చాటుతూ ఈ కుర్రాళ్ళు దేశం గర్వపడేలా చేశారు. పాకిస్థాన్‌తో జరిగిన తుది పోరులో బ్యాటర్లు భారీ స్కోరు సాధించడమే కాకుండా, కీలక సమయాల్లో బౌలర్లు రాణించి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. ఆసియా వేదికపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసిన ఈ విజయం భవిష్యత్తు తరాలకు ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.పసిడి పతకం గెలిచిన ఆనందం ఒకవైపు ఉంటే, పతక ప్రదాన వేదికపై జరిగిన ఈ వినయపూర్వక సంఘటన మరోవైపు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. క్రీడల్లో గెలుపు ఎంత ముఖ్యమో, పెద్దలపట్ల గౌరవం కూడా అంతే ముఖ్యమని వైభవ్ సూర్యవంశీ నిరూపించారు. ఈ అపురూప క్షణాలు భారత క్రికెట్ అభిమానుల గుండెల్లో చిరకాలం నిలిచిపోతాయి.

# డీమార్ట్‌లో తెలివిగా షాపింగ్ చేయడం ఎలా..?

ఈ చిట్కాలు పాటిస్తే భారీ లాభం పొందొచ్చు..

డీమార్ట్.. ఈ పేరు తెలియనివారు దాదాపుగా ఎవరూ ఉండరు. దేశవ్యాప్తంగా బాగా పాపులర్ అయిన రిటైల్ చైన్ బ్రాండ్ ఇది. తక్కువ ధరకే కిరాణా సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి దుస్తుల వరకు ప్రతీది ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. ఒక్కసారి షాపింగ్‌కు వెళ్తే చాలు.. ఇంట్లోకి అవసరమైన ప్రతీ వస్తువు ఇక్కడ లభిస్తుంది. హోల్‌సేల్ ధరలకే వస్తువులు లభించడమే కాకుండా అనేక ఆఫర్లు, డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఒకటి కొంటే ఒకటి ఉచితం, 50 శాతం డిస్కౌంట్ వంటి ఆఫర్లతో కస్టమర్లను డీమార్ట్ ఎప్పుడూ ఆకట్టుకుంటూ ఉంటుంది. దీంతో ఎక్కువమంది డీమార్ట్‌లో షాపింగ్ చేయడానికి ఇష్టపడుతూ ఉంటారు. అయితే తెలివితో, కొన్ని చిట్కాలు పాటించడం వల్ల డీమార్ట్‌లో షాపింగ్ చేసేటప్పుడు భారీగా డబ్బులు ఆదా చేసుకోవచ్చు. అదెలా అనేది ఇక్కడ చూద్దాం.ఈ చిట్కాలు పాటిస్తే డబ్బులు ఆదా-ముందుగా ఏయే ప్రొడక్ట్స్‌పై ఆఫర్లు ఉన్నాయనేది చూడండి. కొన్ని వస్తువులపై ఆఫర్లు ఎక్కువగా ఉంటాయి. మీకు కావాల్సిన వస్తువుల్లో ఆఫర్లు ఉన్న ప్రొడక్ట్స్‌ను ముందుగా కొనుగోలు చేయండి.




-- పాడవని వస్తువులపై ఆఫర్లు ఉంటే పెద్ద మొత్తంలో ఒకేసారి కొనుగోలు చేయండి. దీని వల్ల మీకు డబ్బులు ఆదా అవుతాయి. ఎక్స్‌ఫరీ డేట్‌లను చెక్ చేసి ఒకేసారి కొనుగోలు చేయండి. బియ్యం, నూనె, పప్పులు వంటివి ఎక్కువ రోజులపాటు పాడవ్వకుండా ఉంటాయి. వాటిని చిన్న ప్యాక్‌లు కాకుండా పెద్ద ప్యాక్‌లు కొనుగోలు చేయడం వల్ల డబ్బులు ఆదా అవుతాయి.

-డీమార్ట్‌కు వెళ్లేటప్పుడు ఒకేసారి షాపింగ్ లిస్ట్ తయారు చేసుకోండి. ఏయే వస్తువులు కొనాలనేది ముందే రాసుకోవడం వల్ల అనవసరైన వస్తువులు కొనకుండా ఉంటారు. వేరే వస్తువులను చూసి ఆకర్షితులైనా.. అది అనవసరమనే భావనలో ఉండటం వల్ల కొనుగోలు చేయరు. దీని వల్ల సమయం కూడా ఆదా అవుతుంది. ముందే లిస్ట్ ప్లాన్ చేసుకోవడం వల్ల ఎంత బడ్జెట్ అవుతుందనేది ఒక అంచనా వేసుకోవచ్చు.-వీకెండ్స్‌లో కాకుండా రద్దీ తక్కువగా ఉండే రోజుల్లో డీమార్ట్‌ను సందర్శించండి. నెల ప్రారంభంలో ఉద్యోగులకు జీతాలు వస్తాయి గనుక డీమార్ట్‌లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో తొలివారంలో వెళ్లకపోవడం మంచిది. సోమవారం, మంగళవారాల్లో రద్దీ తక్కువగా ఉంటుంది. ఆ రోజుల్లో వెళితే సౌకర్యవంతంగా షాపింగ్ చేసుకోవచ్చు-డీమార్ట్ సొంత బ్రాండ్ ఉత్పత్తులపై దృష్టి పెట్టండి. వీటి ధరలు మరింత తక్కువగా ఉంటాయి. అలాగే గడువు తేదీ ముగుస్తున్న వస్తువులపై భారీ తగ్గింపులను డీమార్ట్ అందిస్తోంది. దీంతో అలాంటి వస్తువుల గురించి ఒకసారి చెక్ చేయండి.

# 351 పరుగులు చేసినా ఓటమి.. ఆ నిర్ణయమే టీమిండియా కొంపముంచిదా..?




వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో టీమిండియా 351 పరుగులు చేయడం చూసినప్పుడు విజయం దాదాపు ఖాయమనే పరిస్థితి కనిపించింది. భారీ స్కోరు ఉన్నా దానిని కాపాడుకోవడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. వెస్టిండీస్ బ్యాటర్లను ఒత్తిడిలోకి తీసుకురావాల్సిన సమయంలో బౌలింగ్ విభాగం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అనుభవ లేమి, డ్యూ ప్రభావం, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్ పరిస్థితులు భారత బౌలర్ల పనిని మరింత కష్టతరం చేశాయి. చివరి దశలో తీసుకున్న బౌలింగ్ నిర్ణయం కూడా మ్యాచ్‌పై ప్రభావం చూపింది.351 పరుగులు చేసినా డిఫెండ్ చేసుకోలేకపోవడం టీమిండియాకు ప్రధాన సమస్యగా మారింది. భారీ లక్ష్యాన్ని కాపాడుకోవాలంటే కీలక దశల్లో వికెట్లు తీయాల్సి ఉంటుంది. కానీ వెస్టిండీస్ బ్యాటర్లు భారత బౌలింగ్‌పై ఆధిపత్యం ప్రదర్శించారు.డ్యూ ప్రభావం కూడా బౌలర్లకు ఇబ్బందులు తెచ్చింది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పరుగులు నియంత్రించడం మరింత కష్టమైంది. ఈ పరిస్థితుల్లో బౌలింగ్ అనుభవం కీలకంగా మారింది. భారత బౌలింగ్ విభాగంలో ఆ అనుభవం కొంత తక్కువగా కనిపించింది.మ్యాచ్ చివరి దశలో తీసుకున్న నిర్ణయం కూడా చర్చకు వచ్చింది. సిరాజ్ )కు బదులుగా బ్రార్ (దీఙ్మతీ), కాంబోజ్ లకు బౌలింగ్ బాధ్యతలు ఇవ్వడం టీమిండియాకు ప్రతికూలంగా మారింది. ఈ దశలో వారు భారీగా పరుగులు సమర్పించడంతో వెస్టిండీస్ లక్ష్యానికి చేరువైంది.మరోవైపు వెస్టిండీస్ కెప్టెన్ హోప్ ( అద్భుతంగా ఆడి మ్యాచ్‌ను తమ జట్టు వైపు తిప్పారు. భారత బౌలర్లపై ఒత్తిడి పెరిగిన సమయంలో అతని ఆటతీరు కీలకంగా మారింది. ఫలితంగా 351 పరుగుల భారీ స్కోరు కూడా టీమిండియాకు విజయాన్ని అందించలేకపోయింది.ఈ మ్యాచ్‌లో భారత ఓటమికి ఒక్క కారణాన్ని మాత్రమే చెప్పలేం. బౌలింగ్ అనుభవం, డ్యూ ప్రభావం, పిచ్ స్వభావం, చివరి దశలో బౌలర్ల ఎంపిక ఇలా అన్నీ కలిసి ఫలితాన్ని మార్చాయి.

# ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు




ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖ్జ (ఖఅశీష ˜శీబతీ జబర్‌శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖ్జ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ూమీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ?
ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.
ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖ్జ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖ్జ లేదా ఖ్జ ఖజూఙ్ఖవకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

## అతనితో పని చేయడం, స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎంతో ప్రత్యేకం



కథ ఎంత ముఖ్యమో.. ఆ కథలో భాగమయ్యే నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా అంతే ముఖ్యమని అంటున్నారు కథానాయిక మాళవిక మోహనన్. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ చిత్రసీమలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. ఇటీవల 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ.. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి నటించిన 'పాకెట్ నోవెల్' కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు.పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు. 'పాకెట్ నోవెల్'లో విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని మాళవిక

## ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాస్ కన్నుమూత



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాల మాంత్రికుడిగా పేరుగాంచిన ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆయన, చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సినీ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది.సినీ ప్రస్థానం.. ప్రయోగాల బాటసింగీతం శ్రీనివాసరావు 1931 సెప్టెంబర్ 21న నెల్లూరు జిల్లా ఉదయగిరిలో జన్మించారు. కేవలం దర్శకుడిగానే కాకుండా రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన ఆయన తెలుగుతో పాటు పలు ఇతర భాషల్లో కలిపి మొత్తం 60కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు.సినిమా రంగంలో విభిన్నమైన ప్రయోగాలు చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. మాటలు (డైలాగులు) లేకుండా మూకీ తరహాలో ఆయన రూపొందించిన పుష్పక విమానం చిత్రం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే ఆదిత్య 369, భైరవద్వీపం, విచిత్ర సోదరులు, మయూరి, మైఖేల్ మదన కామరాజు, అపూర్వ సహోదరులు, సొమ్మొకడిది సోకొకడిది వంటి ఎన్నో చిరస్మరణీయ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు.సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన చివరి చిత్రం సింగ్ గీతం 94 ఏళ్ల వయసులో కూడా ఆయన దర్శకత్వ బాధ్యతలు చేపట్టి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. చలనచిత్ర రంగానికి ఆయన చేసిన విశేష సేవలకు గాను రెండు జాతీయ పురస్కారాలు, 5 నంది అవార్డులతో పాటు పలు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. విలక్షణ దర్శకుడిగా భారతీయ తెరపై తనదైన చెరగని ముద్ర వేసిన సింగీతం శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు.సినీ ప్రముఖుల సంతాపంసింగీతం శ్రీనివాస్ మృతిపై ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.. ఆయన ఇక లేరనే వార్త తనకు చాలా బాధాకలిగించిందన్నారు. ఆదిత్య 369, పుష్పక విమానం,

## మరీ ఎక్కువ అందంగా ఉందని సినిమాల్లో నుంచి తీసేశారు.



కేవలం అందంగా ఉన్నందుకే ఆమె అనేక సినిమాల నుండి తిరస్కరించబడింది. చాలా మంది దర్శకులు ఆమెను ఒక 'మెయిన్‌స్ట్రీమ్' నటిగా భావించి నిరాకరించారు. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ నటి దియా మిర్జా. నటి దియా తండ్రి జర్మన్ , తల్లి బెంగాలీ. ఆమె తల్లి తన జర్మన్ తండ్రికి విడాకులు ఇచ్చి తిరిగి వివాహం చేసుకున్నారు. ఈ కారణంగా, దియా తన ఇంటిపేరుగా తల్లిదండ్రులిద్దరి ఇంటిపేర్లను ఉపయోగించరు.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది. తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది. "దర్శకులు నన్ను 'మెయిన్‌స్ట్రీమ్'

## శ్రీకాంత్, ఊహల ప్రేమకథ ఎలా మొదలయ్యిందో తెలుసా..



నటుడు శ్రీకాంత్ మేక, తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రస్థానంపై గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడుతూ, ప్రేమకు నిర్వచనం అండర్‌స్టాండింగ్ అని స్పష్టం చేశారు. కేవలం ఆకర్షణతో కూడిన ప్రేమ శాశ్వతం కాదని, నమ్మకం, పరస్పర అవగాహన బంధాన్ని బలపరుస్తాయని ఆయన వివరించారు. తన సతీమణి ఊహతో ప్రేమ వివాహం చేసుకోవడానికి గల కారణాలను పంచుకున్నారు. ఇద్దరూ కలిసి నాలుగు సినిమాలు చేయగా, ఊహ మెంటాలిటీ, ఆమె సాఫ్ట్ నేచర్ తనకు బాగా నచ్చాయని, తనలో కనిపించిన ఆ లక్షణాలే ఆమె పట్ల ప్రేమకు దారితీశాయని చెప్పారు. శ్రీకాంత్ తన వంటల అభిరుచి గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు ఇంట్లో వంటగదిలోకి వెళుతుంటారా అని అడగ్గా, ఇంట్లో కాదు కానీ, తన స్వగ్రామం కర్ణాటకలోని గంగావతిలో స్నేహితులతో కలిసి వంటలు చేస్తుంటానని తెలిపారు. అక్కడ తమకు ఒక హౌస్ ఉందని, స్నేహితులతో వెళ్లినప్పుడు బయట నుంచి తెప్పించుకోవడం కాకుండా, స్వయంగా వంట కార్యక్రమాలు పెట్టుకుంటామని చెప్పారు. పప్పుచారు, చికెన్ వంటివి కూడా వండుతానని, తన భార్య ఊహకు ఫోన్ చేసి వంట పద్ధతులు కనుక్కుంటానని సరదాగా వెల్లడించారు.తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ, తనకు బాగా నచ్చిన దర్శకులలో కె. రాఘవేంద్ర రావు, కృష్ణవంశీ ముందుంటారని చెప్పారు. ఈవీవీ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విశ్వనాథ్ అందరూ ఇష్టమే అయినా, కృష్ణవంశీతో తనకు ఎక్కువ ఫ్రెండ్షిప్ ఉందని, "ఒరే ఒరే" అనుకునేంత చనువు

## ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

## సింగర్స్ లేరని ఆ సినిమాలో పాట పాడిన త్రివిక్రమ్..



దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో హీరో వెంకటేశ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆదర్శ కుటుంబం. ఈ చిత్రాన్ని త్వరలోనే ఆడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో పాల్గొంటున్న త్రివిక్రమ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కెరీర్‌లో అరుదైన గాయకుడిగా మారిన సంఘటనలను, అలాగే తన వ్యక్తిగత అభిప్రాయాలను ఈ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన నువ్వే నువ్వే చిత్రంలోని "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాట ప్రారంభ కోరస్‌ను తానే పాడినట్లు వెల్లడించారు. ఈ పాట రికార్డింగ్ సమయంలో రాత్రి బాగా పొద్దుపోవడంతో, గాయకులు ఎవరూ అందుబాటులో లేరు. మరుసటి రోజు చిత్ర యూనిట్ ఊటీలో షూటింగ్‌కు బయలుదేరాల్సి ఉండటంతో సమయం తక్కువగా ఉండేది. అప్పటి పరిస్థితులలో నేరుగా రికార్డింగ్ చేసుకునే సాంకేతికత కూడా అందుబాటులో లేకపోవడం వల్ల, సంగీత దర్శకుడు కోటితో కలిసి త్రివిక్రమ్ స్వయంగా ఆ పాటలోని కొన్ని లైన్లను ఆలపించారు. "పాపంరో పాపాయిరో" వంటి నాలుగు లైన్ల లిరిక్స్ మాత్రమే తాను పాడానని, "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాటలోని ప్రధాన భాగాన్ని మాత్రం గాయకులే పాడారని త్రివిక్రమ్ స్పష్టం చేశారు. ఈ సంఘటన ఆయన సినీ